
గదుల్లో నీటిని బకెట్లతో తోడుతున్న దృశ్యం

# విద్యార్థులతో వెట్టిచాకిరి

**చేయాల్సిందే అంటున్న వాచ్‌మెన్**


నీటిని పరిశీలిస్తున్న జిల్లా అధికారి వెంకటేష్

16లో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 4, ఆగస్టు 2022 | 16 పేజీలు


# మాటలోని మర్మం మధ్యంతరమే..?



- పెద్దాయన నోట పెద్దమాట
- ఏ క్షణమైనా పిడుగులు పడొచ్చంటూ వ్యాఖ్యలు
- ఎన్నికలకు సిద్ధం కావాలంటూ శ్రేణులకు పిలుపు
- కారు పార్టీలో తుమ్మల వ్యాఖ్యల కలకలం

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఇన్నాళ్లూ మెరుపులు.. ఉరుములకే పరిమితమైన పెద్దాయన పిడుగుల వరకూ వెళ్లారు. ఎవరి నెత్తిన పడుతుందో చెప్పకుండానే పిడుగుల వ్యాఖ్యతో వార్తల్లో వ్యక్తిగా మారారు. బుధవారం నేలకొండపల్లిలో చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యవహార శైలికి కాస్త భిన్నంగానే కనిపిస్తున్నాయి. పిడుగులు పడబోతున్నాయంటూ కార్యకర్తలతో ఎన్నికలకు సిద్ధం కావాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా చేసినట్లుగా కనిపిస్తోంది. తుమ్మల మాటల్లోని మర్మం మధ్యంతర ఎన్నికలు అనివార్యం అన్నట్లుగానే ఉండటంతో కార్యకర్తలు అలర్ట్ కావడం మాట ఎలా ఉన్నా మిగిలిన పార్టీలను మాత్రం ఎలర్ట్ చేసినట్లయింది.

## ఎన్నికలకు సిద్ధంకండి

పాలేరుపైనే నా దృష్టి
ఏక్షణమైనా పిడుగులు పడొచ్చు
-మాజీ మంత్రి తుమ్మల వెల్లడి

నేలకొండపల్లి ప్రభాతవార్త : పాలేరు నియోజకవర్గం పైనే దృష్టి అంతా పెడతా, ఏక్షణమైనా పిడుగులు పడవచ్చు అందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యానాలు చేశారు. ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించేందకు బుధవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేలకొండపల్లికి వచ్చిన సందర్భంగా స్థానిక రిటైర్డ్ ఉపాధ్యాయుడు ముత్తినేని వీరయ్య స్వగృహం నందు టిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలతో ముచ్చటిస్తుండగా ఎలక్షన్‌లు ఎప్పుడు జరుగుతాయని ఒకరు ప్రశ్నించగా స్పందించిన తుమ్మల నాగేశ్వరరావు పై విధంగా వ్యాఖానించారు.



2 లో...



# వాడవాడలా వజ్రోత్సవం

- 15 రోజుల పాటు పంద్రాగస్టు వేడుకలు
- పల్లెపల్లెలో వేడుకలు జరిగేలా ప్రణాళికలు
- 16న ఏకకాలంలో జనగణమన గీతాలాపన
- 1.20లక్షల జాతీయ జెండాలను పంపిణీకి ఏర్పాట్లు
- గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిభా పురస్కారాలు
- వేడుకల పనుల్లో నిమగ్నమైన ఉభయజిల్లాల కలెక్టర్లు

2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రష వ్యాప్తంగా ప్రజలందరిలో దేశభక్తి, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని మేల్కొలిపేలా అంగరంగవైభవంగా దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆగష్టు 8వ తారీఖు నుండి 22వ తారీఖు వరకు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించటానికి ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు మంగళవారం ప్రగతిభవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించే విధంగా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పెంపొందించే విధంగా

# 'గూడెం' రాజకీయాల్లో అనిశ్చితి

- ఎటూ తేల్చుకోలేకపోతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు
- ఎవరు ఏ పార్టీకి వెళ్తారో తెలియని అయోమయం...
- అగమ్యగోచరంగా ద్వితీయ శ్రేణి నాయకుల పరిస్థితి
- ఎటూ తేల్చుకోలేని పరిస్థితుల్లో గూడెం క్యాడర్...
- మల్లగుల్లాలు పడుతున్న ప్రజా ప్రతినిధులు

కొత్తగూడెం, ప్రభాతవార్త

'గూడెం' రాజకీయాలంటేనే.... అక్రమ పొత్తులు... ఎవరు ఏ పార్టీకి చెందిన వారో తెలుసుకోవడానికి చాలా సమయమే పడుతుంది... ఒకరు ఒక పార్టీ నుంచి పోటీ చేస్తామని చెప్పి... తీరా టిక్కెట్ రాలేదని ఇంకో పార్టీలోకి జంప్ అవుతారు... అక్కడ కూడా అనుకున్నంత ఆదరణ లభించకపోతే ఇంకో పార్టీ బండెక్కుతారు... ఇలా రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటాయి... అసలు 'గూడెం' రాజకీయాలను అంచనా వేయాలంటే ఎవరి తరం కాదని పలువురు చెప్తుంటారు... నిన్న ఒక పార్టీ కండువా కప్పుకున్న వారు తెల్లవారగానే ఇంకో పార్టీ తీర్థం పుచ్చుకుంటారు...

2 లో...






### మాటలోని మర్మం
# మధ్యంతరమే..?

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర రాజకీయాల్లో సైతం చక్రం తిప్పిన సీనియర్ రాజకీయవేత్త, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపాయి. గత కొంతకాలంగా పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్న తుమ్మల ఈ నడుమ కాస్త దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. పాలేరు నుండి తాను పోటీచేయబోతున్నానని ప్రకటించిన నాడే ఆయన తన నిర్ణయాన్ని చెప్పకనే చెప్పారు. పార్టీలో కొనసాగుతూ పార్టీ ప్రకటించక ముందే తనకు తానే ప్రకటించుకోవడం ద్వారా అవసరమైతే తెగదెంపులకు తాను సిద్ధమన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో పాలేరు నియోజవర్గ పర్యటనలో పలు వ్యాఖ్యాలు చేసిన ఆయన పార్టీలోని కొందరు నేతలను టార్గెట్ చేసినట్లు మాట్లాడారు. కాగా తాజాగా బుధవారం నేలకొండపల్లిలో ఆయన చేసిన వ్యాఖ్యలు మాత్రం రాజకీయంగా ప్రకంపనలు సృష్టించినట్లయింది. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు... బీజేపీలో నేతల చేరికలపై సర్వత్రా చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో తుమ్మల నోట పిడుగులాంటి వ్యాఖ్యలు రావడం రాజకీయాలను మరింత వేడెక్కించింది. ఒక వైపు బీజేపీ, టీఆర్ఎస్‌ల నడుమ పరిస్థితి ఉప్పు నిప్పులా ఉండటం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటుండటం, చీకోటి ప్రవీణ్ కేసులో ఈడీ కొందరు ప్రజాప్రతినిధులను కూడా ప్రశ్నించబోతున్నట్లు వార్తలు వస్తుండటంతో తుమ్మల ఏ దృష్టితో ఈ వ్యాఖ్యలు చేశారన్నది ఎవరికీ అంతుపట్టకుండా పోయింది. కేవలం జిల్లాస్థాయిలో జరిగే మార్పులకైతే తుమ్మల లాంటి సీనియర్ నేత పిడుగులు అనే పదం వాడే అవకాశమే లేదు. ఒక వేళ తాను కారు దిగడానికి సిద్దమైనా తాను బయటకు వెళితే అధికార పార్టీకి పిడుగుపాటే అన్నట్లుగా వ్యాఖ్యానించటానికి ఆయన స్వంత డబ్బా కొట్టుకునే వ్యక్తి కూడా కాకపోవడంతో పెద్దాయన మాటల్లో ఏదో పెద్ద విషయమే ఉందన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. తుమ్మల వ్యాఖ్యలు కేవలం ఎన్నికల కోసమే అనుకున్నా ఆయన మాట ప్రకారం మధ్యంతర ఎన్నిక అనివార్యం అని చెప్పకనే చెప్పినట్లయింది. టీఆర్ఎస్ పెద్దలతో అవినాభావ సంబంధాలు కలిగిన తుమ్మల పార్టీ పెద్దల మనసులోని మాటనే ఇలానే వెల్లడించినట్లు కనిపిస్తోంది. ఎన్నికలకు సిద్ధం కావాలంటూ ఆయన శ్రేణులను కోరడం కూడా మధ్యంతర ఎన్నికలనే బలపరిచి నట్లు అవుతోంది. అయితే అలర్ట్‌గా ఉండాలంటూ తుమ్మల ఇచ్చిన పిలుపుతో శ్రేణుల అప్రమత్తం కావడం మాట ఎలా ఉన్నా మిగిలిన రాజకీయ పార్టీలు మాత్రం అలర్ట్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



## ఎన్నికలకు సిద్ధంకండి

మొదటి పేజీ తరువాయి

గతంలో చేసిన తప్పులు మళ్ళీ జరగకుండా చూసుకోండి అని ఆయన చెప్పారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పైనే దృష్టి పెట్టి కార్యకర్తలతో కలవలేకపోయానని ఆయన అన్నారు. ఇప్పుడు పూర్తి సమయం కేటాయిస్తానని ఆయన చెప్పారు. గత ఎన్నికలలో రాష్ట్రం మొత్తం తిరిగా ఇప్పుడు మాత్రం దృష్టి అంతా పాలేరు పైననే పెడతానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన నాచేపల్లి పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు ముత్తినేని అనంతరామయ్య చిత్రపటం వద్ద తుమ్మల నాగేశ్వరరావు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అలాగే, పితృవియోగానికి గురైన ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్‌ను ఆయన పరామర్శించారు. మృతుడు రేగూరి రాజలింగం చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తమ్మినేని కృష్ణయ్య, తుపాకుల ఏడుకొండలస్వామి, మండల టీఆర్ఎస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొర్లకుంట నాగేశ్వరరావు, ఎనికె జానకిరామయ్య, కడియాల శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్, గెల్లా జగన్‌మోహన్‌రావు, కడియాల నరేష్, వాకదాని నాగేశ్వరరావు, కళ్ళెం కృష్ణారెడ్డి, యడవల్లి సైదులు, తలశిల రాధాకృష్ణమూర్తి, చవలం వెంకటేశ్వర్లు, గుడిపాటి ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా వజ్రోత్సవం

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పెంపొందించే విధంగా జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళాలని ఆదేశించారు.

### 15 రోజుల పాటు ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 8 నుండి 22వ తేదీ వరకు ప్రతి రోజు నిర్వహించే కార్యక్రమాలు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని, అధికారులు ఏ రోజు ఏఏ కార్యక్రమాలు నిర్వహించేది .. నివేదికలు తయారు చేసి ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఇందులో భాగంగా 8వ తారీఖున ఘనంగా వజ్రోత్సవ ప్రారంభ సమరోహాన్ని ఘనంగా నిర్వహిస్తారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు జాతీయ గీతాలాపన నిర్వహించి స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 9వ తారీఖున మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి జాతీయ జెండాను పంపిణీ చేసి 15వ తారీఖున ప్రతి ఇంటిపై ఎగురే విధంగా ప్రచారం కార్యక్రమం నిర్వహించనున్నారు. 10వ తారీఖున గ్రామగ్రామాన మొక్కలను సరఫరా చేసి ప్రతి ఇంటిలో స్వాతంత్ర్య స్ఫూర్తితో గుర్తుచేసుకుంటూ మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలి. 11వ తారీఖున గ్రామాల నుండి జిల్లాల వరకు యువత, క్రీడాకారులు, వాకర్స్, స్వచ్ఛంద సంఘాలు వంటి వారితో కలిసి 2కే రన్ నిర్వహించాలి. 12వ తారీఖు అత్యంత పవిత్రమైన రాఖీపౌర్ణమి సందర్భంగా వివిధ మీడియా సంస్థల ద్వారా ప్రత్యేక వజ్రోత్సవ కార్యక్రమాలు ప్రసారాలు జరిగే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. 13వ తారీఖున వివిధ సామాజిక, విద్య వంటి సంఘాల భాగస్వామ్యంతో జాతీయ జెండా పూని వజ్రోత్సవ ర్యాలీలు నిర్వహించాలని, 14న సాంస్కృతిక సారధి కళాకారులతో ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో జానపద కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 15వ తారీఖున వాడవాడలా జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. 16వ తారీఖున ఏకకాలంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన, సాయంత్రం కవిసమ్మేళనాలు వంటివి నిర్వహించనున్నారు. 17వ తారీఖున యువత, స్వచ్ఛంద సంఘాలు, సామాజిక సంఘాలు మొదలగు వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నారు. 18వ తేదీన గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో "ఫ్రీడం కప్" పేరుతో ఆటల పోటీలు నిర్వహించనున్నారు. 19వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, అనాధశరణాయాలు, జైళ్ళో ఖైదీలకు పండ్లు, మిఠాయిలు పంచనున్నారు. 20వ తేదీన దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని చాటే విధంగా చిత్రలేఖనాలు, ముగ్గుల పోటీలు,వ్యాసరచనలు నిర్వహించనున్నారు. 21వ తేదీన స్థానిక సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. అదేవిధంగా 22వ తారీఖున జిల్లా కేంద్ర కార్యాలయాల్లో వజ్రోత్సవ వేడుకలు నిర్వహించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

### -1.20లక్షల జాతీయ జెండాలను పంపిణీ చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం

దేశచరిత్రల్లో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని భావించి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.20కోట్ల ఇండ్లపై జాతీయ జెండా ఎగురవేసే విధంగా పటిష్టమైన ప్రణాళికను తయారు చేసింది. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 16వ తారీఖున చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఒకే సమయంలో జాతీయగీతం జనగణమన గీతాలాపనం నిర్వహించేటట్లు ప్రచారం ముమ్మరం చేసింది. వజ్రోత్సవాల్లో భాగంగా గ్రామాల నుండి జిల్లాల వరకు పంచాయతీలు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిని విద్యుత్ కాంతులతో అలంకరించి, బాణాసంచా కాల్చడం ద్వారా పండుగ వాతావరణాన్ని కల్పించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసింది. అంతేకాకుండా యువతలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి క్రీడాపోటీలు నిర్వహిస్తుంది. ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇరు జిల్లా కలెక్టర్‌లకు అందినట్లు సమాచారం. దేవాలయాలు విద్యుత్ కాంతులతో అలంకరించి సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు, స్వాతంత్ర్య సమర యోధుల వీరగాధల ఆలాపనం చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థిలోను స్వాతంత్ర్య సమరోత్సవం నింపేవిధంగాను, గాంధీజీ స్వాతంత్ర్య పోరాటం తెలిసేవిధంగాను ఈ వజ్రోత్సవ వేడుకల రోజుల్లో సినిమా హాలు నందు ఉచితంగా ప్రదర్శించాలని ఆదేశించారు.

# 'గూడెం' రాజకీయాల్లో అనిశ్చితి

మొదటి పేజీ తరువాయి

ఇలా గల్లీ నాయకులు, కార్యకర్తలు అయితే ఏమైనా అనుకోవచ్చులో... నాయకుడు నచ్చలేదనో, లేక తమ నాయకుడికి తమకు పొంతన కుదరడం లేదనో అనుకోవచ్చు... కానీ ఇక్కడ మాత్రం గల్లీ నాయకులు, కార్యకర్తలు కాదండోయ్... ఏకంగా బడా నాయకులే పార్టీలు మారుతుంటారు... అసలు ఎప్పుడు ఎలా ఏ విధంగా పరిణామాలు మారుతాయో కూడా ఎవరూ ఊహించి ఉండరు... రాష్ట్రంలో ఎక్కడా లేనంతగా కొత్తగూడెం రాజకీయాల్లో సడన్ ట్విస్ట్‌లు ఎక్కువగానే ఉంటాయండోయ్... ఇక నాయకుల అడుగు జాడల్లో నడిచే వారు మాత్రం వారు ఎటెళ్తే వీరు కూడా అటు వైపే మొగ్గు చూపుతారు... ఇదంతా తెలియని గల్లీ నాయకులు మాత్రం మా నాయకుడు గొప్ప అంటే మా నాయకుడు గొప్ప అంటూ ప్రగల్భాలు పలుకుతారు... అయితే ప్రస్తుతం కొత్తగూడెంలో రాజకీయ అనిశ్చితి మొదలైంది... అధికార పార్టీలో ఉన్న నాయకులే గ్రూపులుగా విడిపోవడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ఎవరు ఏ పార్టీకి వెళ్తారో అని కూడా తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో... పార్టీ క్యాడర్ విడిపోకుండా ఉండేందుకు ఏం చేయాలి... ఎవరిని ఎలా దారిలోకి తీసుకురావాలంటూ బడా నాయకులు ఇప్పటి నుంచే ప్లాన్‌లు వేసుకుంటున్నారు. ఈ విషయం బయటికి తెలిస్తే తమ పరువు పోతుందని ఇన్ని రోజులు కప్పిపుచ్చుకున్నా కానీ చాపకింద నీరులా ఈ వార్ నడుస్తూనే ఉంది... అది కూడా చిలికిచిలికి గాలివానలా మారింది... ఏకంగా ఎంపీలు, ఎమ్మెల్యేల ఎదుటే గల్లా పట్టుకొని నువ్వెంత... నీ బ్రతుకెంత... అనుకునే స్థాయికి దిగజారారంటేనే చెప్పవచ్చు... కారు పార్టీలో ఏ మేరకు అసంతృప్తి నాయకులు ఉన్నారో అని... ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం ఎటువైపు వెళ్ళాలో తెలియని అగమ్యగోచర పరిస్థితుల్లో పడ్డారు.

### - ఎటూ తేల్చుకోలేకపోతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు

క్యాడర్ మొత్తం ఒకే వైపు ఉంటే... ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో వారి వెంట క్యాడర్ అనుకున్న స్థాయిలో ఉండటం లేదనే అసంతృప్తితోనో ఏమో కానీ ఒకటిగా ఉన్న టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను చీలికలుగా చేశారనే ఆరోపణలు మాత్రం వినిపిస్తున్నాయి. దీంతో కొంత మంది మంత్రి క్యాడర్, మరికొంత మంది విప్ క్యాడర్, ఇంకొందరు ఎమ్మెల్సీ క్యాడర్, ఇక మిగిలిన వారు మాత్రం ఎటు వెళ్లాలో తెలియక తటస్థంగా ఉన్నట్లు అవగతమవుతోంది. అయితే తాజా పరిణామాలు పలు అనుమానాలకు తావిస్తోంది...

కొత్తగూడెం మున్సిపాలిటీ కౌన్సిలర్లు మూడు వర్గాలుగా విడిపోయిన కారుపార్టీ కౌన్సిలర్ల పంచాయతీ కొత్తగూడెం ఎమ్మెల్యే నివాసంలో వాడీవేడిగా కొనసాగిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో గత నాలుగు రోజుల క్రితం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు వెంకట వీరయ్య, హరిప్రియలు వచ్చారు. ఆ సమయంలో కొత్తగూడెం కౌన్సిలర్ భర్త, కౌన్సిలర్ల మధ్య ఘర్షణ జరిగింది. ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే వనమాలు వారికి సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మరికొందరు కౌన్సిలర్లు ఛైర్‌పర్సన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో ఛైర్‌పర్సన్ వర్గం ఆమెకు వ్యతిరేకంగా ఉన్న కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో అసహనానికి గురైన ఎంపీలు, ఎమ్మెల్సీ తాతా మధు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ప్రజా ప్రతినిధులు వచ్చినప్పుడు గౌరవించే పద్ధతి ఇదేనా అని కౌన్సిలర్లపై ఎంపీలు, ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

### - అగమ్యగోచరంగా ద్వితీయ శ్రేణి నాయకుల పరిస్థితి

బడా నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ తమకు తోచినట్లుగా... తమకు నచ్చిన వారి జట్టుకు వెళ్లిపోతుంటే... ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం ఏం చేయాలి,... తాము ఎటువైపు వెళ్లాలి... ఎవరికి జేజేలు కొట్టాలంటూ అగమ్యగోచర స్థితిలో పడ్డారు. అభివృద్ధిని మరిచి పంచాయతీకెక్కిన స్థానిక ప్రజా ప్రతినిధులను తీరును చూసి వారి వెంట తిరిగే కార్యకర్తలు అయోమంలో పడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరిస్థితి కారు పార్టీలో తారసపడుతోంది. సొంతపార్టీలో ఉన్న వారే క్యాడర్‌ను విడదీస్తున్నారనే వార్తలు వినవస్తున్నాయి. ఇదంతా చూసిన ప్రజా ప్రతినిధులు మల్లగుల్లాలు పడుతున్నారు. తమకు నచ్చిన వారి వెంటే తాము ఉంటామంటూ ఏ ఎండకు ఆ గొడుగు అన్నట్లు పలువురు ప్రజా ప్రతినిధుల తీరు ప్రస్తుత పరిస్థితులను బట్టి అవగతమవుతోంది.

### - కారు పార్టీలో మొదలైన అసమ్మతి...

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కారుగుర్తు పార్టీలో అసమ్మతి వర్గం మొదలైంది... బడా నాయకులు చెప్పినట్లు వినకపోయినా... వారి మాటలను కొంచమైనా నిర్లక్ష్య పెట్టినా వెంటనే ఆ ప్రజా ప్రతినిధి వెనుక ఉండే క్యాడర్‌ను చీలికలు చేసి మూడుముక్కలాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. బడా నాయకులు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీల స్థాయిలో ఉన్న నాయకులే ఈ చీలికలకు కారణమవుతున్నారని పలువురు చెప్పున్నారు. ఒక నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు, మంత్రికి అసలు పొంతన ఉండటం లేదు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి దాపురించింది. ఏ నియోజకవర్గంలో కూడా నాయకుల మధ్య సఖ్యత లేదనే చెప్పాలి. పార్టీ కార్యక్రమాల్లో కూడా క్యాడర్ పాల్గొనడం లేదని తెలుస్తోంది. అయితే చోటామోటా నాయకులు కూడా తమ వెంట ఓ పదిమందిని వేసుకొని తమకు నచ్చిన వారి వద్దకు వెళ్లి మేమంతా మీ వెంటే ఉంటామంటూ చెప్పుకొని వారి అడుగుజాడల్లో నడుస్తున్నట్లు ప్రస్తుత పరిణామాలను బట్టి అర్థమవుతోంది. అయితే ప్రస్తుత పరిణామాలను బట్టి ఎవరు ఏ పార్టీకి వెళ్తారు... ఏజెండా పట్టుకొని తిరుగుతారనేది సస్పెన్స్‌గా మారింది.

# వరుస దొంగతనాలతో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

## ఒకే రాత్రి ఐదు ఇళ్లల్లో దొంగతనం

## సీసీ కెమెరాలు లేకపోవడం గమనార్హం

*తిరుమలాయపాలెం ఆగస్టు 3 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరుస దొంగతనాలతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. రెండు సంవత్సరాల కాలంలో ఎన్నో దొంగతనాలు జరిగాయి కానీ ఇంత వరకు ఒక్క కేసు కూడా రికవరీ చేయలేదు. మండల కేంద్రంలోని 5 ఇళ్లల్లో, ఒక షాపులో మంగళవారం రాత్రి దొంగతనానికి పాల్పడ్డారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఉండగా అయినా దొంగతలు రెచ్చిపోతున్నారు. బస్టాండ్ సెంటర్లో ఉప్పల వెంకటేశ్వర్లు టీ క్యాంటీన్లో దొంగతనానికి పాల్పడగా, కొండబాల





బాబూరావు, పోట్ల హరిప్రసాద్, మరికొందరి ఇళ్లల్లో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. కొన్ని ఇళ్లల్లో దొంగతనానికి ప్రయత్నించి విఫలమయ్యారు. మండల కేంద్రంలోనే దొంగతనాలకు పాల్పడితే మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం వలన దొంగతనాలకు పాల్పడుతున్నారు. సీసీ కెమెరాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి పోలీసులు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని ప్రజా ప్రతినిధులు, నాయకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్.ఐ. వరాల శ్రీనివాసరావు అతి త్వరలోనే దొంగలను గుర్తిస్తామని తెలిపారు.

# వరిలో వెదజల్లే పద్ధతి లాభదాయకం



*కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొమ్మినేపల్లి క్లస్టర్లో క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి చైతన్య పరచడం జరిగింది. భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా, వరిలో వెదజల్లు సాగు పద్ధతిపై క్షేత్ర ప్రదర్శనలను నిర్వహించచారు.

**భాసర్వరం ఎరువులు కరిగించు బ్యాక్టీరియా ఎరువు వాడకం విధానాలు**

భూమిలో వేయుట, 2 కిలోల జీవన ఎరువును 200కిలోల పశువుల ఎరువుతో కానీ వాళ్ళ పాముల యువతకాన్ని కలిపి వారం రోజుల పాటు నీడలో ఉంచి పంట వేసుకునే సమయంలో లేదా ఆఖరి దుక్కిలో అంటే విత్తిన వెంటనే నీటితో తడిపి సమానంగా చల్లుకోవాలి.

**విత్తన శుద్ధి....**

విత్తన శుద్ధి చేయుటకు ఒక ఎకరానికి సరిపడావిజ్ఞాన్ తీసుకొని 200గ్రాముల జీవన ఎరువును బెల్లం ద్రావణం 100మిల్లీ లీటర్ల నీటిలో 10గ్రాములు బెల్లంతో కలిపి కాచి పాకం వచ్చే వరకు మరిగించి చల్లార్చి వాడెవలెను. విత్తనం చుట్టు సమానంగా పట్టెటట్లు కలుపుకొని విత్తుకునే ముందు మాత్రం పట్టించాలి.

**నారును ముంచి వాడే పద్ధతి....**

నారుమడి పంటలలో ఈ పద్ధతి బాగా ఉపయోగపడుతుంది. ఒక కిలో జీవన ఎరువు పీఎస్బీ పొడిని 10లీటర్ల నీటిలో 1:10నిష్పత్తిలో బాగా కలిపి ద్రావణం తయారు చేసుకొని నారును ముఖ్యంగా వేరు భాగాలను ద్రావణాల్లో మునిగేలా 15నుంచి 30నిమిషాల పాటు ఉంచవలెను. ఈ విధంగా వరి కూరగాయల పంటలలో అన్ని రకాల పంటలలో పద్ధతి బాగా ఉపయోగపడుతుంది.

**– భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరీయావలన ఉపయోగాలు....**

పీఎస్బీ జీవన ఎరువులు భూమిలో వేయడంవలన రసాయన ఎరువైననాభాస్వరంకు అయ్యే ఖర్చును 20నుంచి 30శాతం వరకు తగ్గించవచ్చును. జీవన ఎరువులోనిసూక్ష్మజీవులు వలన విత్తనం త్వరగా మొలకెత్తి ప్రక్క వేళ్ళు ఎక్కువగా వస్తాయి. పీఎస్బీ జీవన ఎరువులు వాడడం వలన అధిక దిగులు పొందే అవకాశం ఉన్నది. జీవన ఎరువులు వాడడం వలన రసాయన ఎరువులకు అయ్యే ఖర్చు తగ్గించవచ్చును.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి, వ్యవసాయ విస్తీర్ణ అధిరి షేక్ మున్ని, రైతులు అంబడిపూడి మల్లికార్జున్, ఫకీరయ్య, భూక్యా రవి, హన్మంతరావు, వీరన్న పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

*తొర్రూరు, ఆగస్టు 03, ప్రభాతవార్త:*

ఈ నెల 7న మహబూబాబాద్ జిల్లాలో జరిగే ఏఐఎస్ఎఫ్ 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ మండలాధ్యక్షులు సురేష్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి పాలకవర్గాలు విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తూ విద్యకు సరైన నిధులు కేటాయించకుండా వసతులు కల్పించకుండా పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చంటి, రోహిత్, మహేష్, సోమేష్, అభినవ్, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

## మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కవిరాజు

*కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గోవింద్రాల బంజరకు చెందిన రాయబారపు కవిరాజు బుధవారం నియమితుల య్యారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ నియామక పత్రంను అందజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు పార్టీ అధికారంలోకి వచ్చే వరకు పోరాడుతానని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ పోరాటంలో ముందుంటానని రెండవ సారి అధ్యక్షులుగా నియమితులైన కవిరాజు స్పష్టం చేశారు. కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీలు, వాటి అమలుకై దశల వారీగా ఉద్యమిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, రాంరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటానని అన్నారు. కాగా కవిరాజు నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ఎస్సీ సెల్ శ్రేణులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## వీఆర్ఏల దీక్షలకు పీఆర్టీయు సంఘీభావం



*కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

కామేపల్లి తాహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు పీఆర్టీయు కామేపల్లి మండల శాఖ బుధవారం సంఘీభావం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా వీఆర్ఏలకు రెగ్యులర్ వేతనం ఇవ్వాలని, వారసత్వ నియామకాలు కొనసాగించాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, అర్హత కలిగినవీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. శిబిరాన్ని సందర్శించి సంఘీభావం వ్యక్తం చేసిన వారిలో పీఆర్టీయు మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, కార్యదర్శులు పి. రాములు, టి. వెంకన్న తదితరులు ఉన్నారు.

## పచ్చదనం పెంపుదలకు పల్లె ప్రకృతి వనాలు

*కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*



క ముచ్చర్ల గ్రామ పంచాయితీలో పల్లె ప్రకృతి వనంలో బుధవారం మొక్కలు నాటారం. నాటిన మొక్కలకు నీళ్లుపోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో సైడు కాల్వలు తీయించారు. తల్లిపాల వారోత్సవాలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎపీవో ఎ. శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శి బి. రవికుమార్, టీఏ భాస్కర్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కరోనా వ్యాక్సిన్ బూస్టర్‌డోసులు

*గుండాల, ఆగస్టు 3 ప్రభాతవార్త :*



మండలంలో కరోనా వ్యాక్సిన్ బూస్టర్ డోసు టీకాలు బుధవారం ముత్తాపురం గ్రామంలో వేసారు. కరోనాను నియంత్రించేందుకు ఇప్పటికే రెండు పర్యాయాలు కోవిడ్ టీకాలు పూర్తయిన వారికి ప్రభుత్వం ఆదేశాలతో డాక్టర్ రవిచంద్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఆవరణలో క్యాంపు నిర్వహించి 60 మందికి టీకాలు వేసారు. ఇప్పటికే రెండు డోసులు వేసుకొని గడువు పూర్తయిన ప్రతీ ఒక్కరూ బూస్టర్ డోసు వేయించుకోవాలని ఎఎన్ఎం భువనేశ్వరి సూచించారు. కరోనా కేసులు ఇప్పటికే మండలంలో రెండు కేసులు నమోదయ్యాయని ప్రతీ ఒక్కరూ విధిగా మాస్కు ధరించి వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు సామాజిక దూరాన్ని పాటించాలని కోరారు. ఎవరికైనా కరోనా లక్షణాలు ఉన్నట్లైతే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి టెస్టులు చేయించు కోవాలని తెలిపారు.

## బైకును ఢీకొన్న ఎమ్మెల్యే రాములు నాయక్ కారు

*రఘునాధపాలెం ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ కారు మంగళవారం బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామేపల్లికి చెందిన భూక్యా అంజి కారేపల్లి మండలం బీక్యా తండాకు చెందిన గోగులోత్ పవన్ కల్యాణ్ ఇద్దరు స్నేహితులు వీరి ప్రతి రోజు ఖమ్మం నగరంలోని ఓ వస్త్ర దుకాణంలో పనిచేసేందుకు వస్తారు. ఈ క్రమంలో మంగళవారం వారు బైక్‌పై బయలేద్దరారు. ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం మంచుకొండ శివారు పెట్రోల్ బాంకు వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన స్పీడ్ కంట్రోల్ డ్రమ్ముల వద్ద ఖమ్మం నుంచి కారేపల్లి వెళుతున్న ఎమ్మెల్యే రాములు నాయక్ కారు బలంగా బైకును ఢీకొట్టింది. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆటో ద్వారా ఖమ్మం తరలిస్తుండగా 108 వాహనం వచ్చి వారిని ఆస్పత్రికి తరలించారు.

## చైర్మన్‌ను కలిసిన నూతన జూనియర్ అసిస్టెంట్లు



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

వీఆర్వోల సర్దుబాటులో భాగంగా ఇల్లెందు మున్సిపాలిటీకి పది మంది వీఆర్వోలను జూనియర్ అసిస్టెంట్లుగా జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ పంపించారు. జిల్లా కలెక్టర్ ఆదేశంతో ఆ పది మంది వీఆర్వోలు జూనియర్ అసిస్టెంట్లుగా బుధవారం ఇల్లెందు మున్సిపాలిటీలో కమీషనర్ అంకుష్‌షావలికి రిపోర్టు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకుష్‌షావలిలను మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వరరావు వారితో మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేసేందుకు వచ్చినందుకు తమకెంతో సంతోషంగా ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

## నేడు ఉపాధ్యాయులకు ఇన్స్పైర్ మానాక్ శిక్షణ

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు మండలం, పట్టణంలోని ప్రభుత్వ, ప్రవేటు, రెసిడెన్సియల్, అన్ని మేనేజ్మెంట్స్‌కు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం ఇన్స్పైర్ మానాక్ శిక్షణ ఉంటుందని ఇల్లెందు ఎంఈవో పిల్లి శ్రీనివాసరావు తెలిపారు. సింగరేణి ఉన్నత పాఠశాలలో ఉండే శిక్షణలో సంబంధిత ప్రధానోపాధ్యాయులు తమ ఉపాధ్యాయులను ఉదయం పది గంటలకు హాజరయ్యే విధంగా చూడాలని తెలిపారు. ప్రతీ ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు, ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు వారిలో ఒకరు సైన్సు, గణితం ఉపాధ్యాయులు ఉండాలని ఎంఈవో తెలిపారు. ఇల్లెందు, టేకులపల్లి, గుండాల, ఆళ్లపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులు హాజరు కావాల్సి ఉంటుందని ఎంఈవో తెలిపారు.




# ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలే రాజయ్యకు ఘననివాళి

**-ఘనంగా సున్నం**

**రాజయ్య ద్వితీయ వర్ధంతి సభ**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం మాజీ శాసనసభ్యులు మరియు సీపీయం మాజీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య రెండవ వర్ధంతి సభ బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో రాజయ్య స్థూపం వద్ద సీపీయం రాష్ట్ర, జిల్లా, పట్టణ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రాజయ్య స్థూపం దగ్గర పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆవిష్కరించి దివంగత మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, బొజ్జి చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నాయకులను పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు వేదిక మీదకు ఆహ్వానించగా .. సభకు సీపీయం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షత వహించారు. ఈ సభలో సీపీయం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ .. ప్రజాసమస్యలపై నిరంతరం ప్రజలను సమీకరించి పోరాటాలు చేయడమే అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్యకు అర్పించే ఘననివాళి అన్నారు. భద్రాచలం డివిజన్‌లో అనేక



పోరాటాలకు రాజయ్య నాయకత్వం వహించారని, శాసనసభ్యుడిగా ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రభుత్వ విధానాలను ఆయన ఎండగట్టిన విషయాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. నిత్యం ప్రజలతో ఉంటూ నిరాడంబర జీవితం రాజయ్య గడిపారని అన్నారు. గోదావరి వరద సమయాల్లో అన్ని గ్రామాలు తిరుగుతూ ఉన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తూ బాధితులకు మనోధైర్యాన్ని కల్పించేవారని, ఈ వరదల్లో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపించిందని చెబుతూ రాజయ్య మరణం సీపీయం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. అనంతరం సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే.రమేష్ మాట్లాడుతూ అసెంబ్లీలో భద్రాచలం డివిజన్ సమస్యలే కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యలను రాజయ్య ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. పట్టణ అభివృద్ధిలో రాజయ్య తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి, సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు రేణుక, బీబీజి తిలక్, పట్టణ నాయకులు పి.సంతోష్‌కుమార్, లీలావతి, ఎస్.రామకృష్ణ, డి.లక్ష్మీ, యు.జ్యోతి, బి.సుకుమ, జి.జీవనజ్యోతి, కోరాడ శ్రీనివాస్, చేగొండి శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్, ఎం.వి.వి.ఎస్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**-సున్నం రాజయ్య నిస్వార్థ శాసనసభ్యులు -సీపీఐ**

మూడు పర్యాయాలు భద్రాచలం శాసనసభ్యుడిగా ప్రజా ఉద్యమాల్లో ప్రజల యొక్క కష్టసుఖాల్లో భాగస్వామ్యం అయిన భద్రాచలం మాజీ శాసనసభ్యుడు కామ్రేడ్ సున్నం రాజయ్య అని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ అన్నారు. సున్నం రాజయ్య రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

## మాల్యాద్రి టైల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన బూర్గంపహాడ్ గౌతంపురం కాలనీలోని ప్రైమరీ స్కూల్‌లో 78 మంది విద్యార్థులకు మోరంపల్లిబంజరకు చెందిన మాల్యాద్రి టైల్స్ ఆధ్వర్యంలో నిర్వాహకులు మేడగం లక్ష్మీరెడ్డి, మల్లారెడ్డిలు బుధవారం రూ.17వేల విలువైన నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. గోదావరి వరదల కారణంగా పాఠశాల విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు వరదల్లో కొట్టుకుపోవడంతో వారికి తమవంతుగా వీటిని అందించామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు వితరణ అందించిన మాల్యాద్రి టైల్స్ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారుపల్లి శ్రీనివాస్‌ను పరామర్శించిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



బూర్గంపహాడ్ మండలం కోయగూడెం గ్రామపంచాయతీకి చెందిన మలిదశ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ నాయకుడు పారుపల్లి శ్రీనివాస్‌కి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు తీసెయ్యడం జరిగింది. ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత బుధవారం శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శ్రీలత వెంట తెరాస మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, కోయగూడెం గ్రామసర్పంచ్ తుపాకుల రామలక్ష్మి, టిఆర్ఎస్ సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, మండల కార్మిక విభాగం అధ్యక్షుడు మర్రి సాంబారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఆసరా పెన్షన్‌లు మంజూరు చేయాలి -బీజేపీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయంలోని ప్రత్యేక అధికారి నాగలక్ష్మికు ఆసరా పెన్షన్‌లు సకాలంలో విడుదల చేయాలని బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజేపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ .. ఆసరా పెన్షన్‌లపై దివ్యాంగులు, వృద్ధులు వైద్యమందుల కోసం, ఇతర అవసరాల కోసం ఆసరా పెన్షలపైనే ఆధారపడతారని, రాష్ట్ర ప్రభుత్వం అట్టి వారిని దృష్టిలో పెట్టుకుని ప్రతి నెల 1వ తేదీ లోపు ఆసరా పెన్షన్‌లు మంజూరు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన ఆసరా పెన్షన్‌లు ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. మండల ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, సూరత్ సుదర్శన్, కొంజర్ల ముక్తేశ్వరరావు, గద్దం శ్రీహరి, సీనియర్ నాయకులు పొదిలి చెన్నకేశవ, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు పేరం ఉపేందర్, అల్లాడి వెంకట సుబ్బారావు, జయరాజు శ్రీనివాస్, రాము, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక, తాళ్ళగొమ్మూరు, అంజనాపురం, ఉప్పుసాక, బూర్గంపహాడ్, లక్ష్మీపురం, మోరంపల్లిబంజర, గ్రామపంచాయతీలకు చెందిన 10 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరు అయిన మొత్తం రూ.2,61,000ల చెక్కులను జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రభుత్వ విప్ మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్ళి ఈ చెక్కులను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, తెరాస మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, తాళ్ళగొమ్మూరు సర్పంచ్ కొయ్యల పుల్లారావు, టిఆర్ఎస్ సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, మండల కార్మిక విభాగం అధ్యక్షుడు మర్రి సాంబారెడ్డి, పినపాక నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లకోటి పూర్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోతు శ్రీను, ముత్యాల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**-ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అవ్వాలి**

**-సీడీపీవో నవ్యశ్రీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని ముర్రిపాలు బిడ్డకు సంజీవిని లాంటిదని, ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ అయ్యేలా ప్రణాళికలు రచ్చించుకోవాలని దుమ్ముగూడెం ఐసీడీఎస్ సీడీపీవో నవ్యశ్రీ అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ములకపాడు గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీని బుధవారం నిర్వహించారు. అనంతరం ములకపాడు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, పిల్లలతో సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రిపాలు తాగించాలని, బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని గర్భిణీలకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకొని, రక్తహీనత లేకుండా చూసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఇటీవల గోదావరి వరదలకు ముంపుకు గురైన ముసలిమడుగు, పర్ణశాల క్రాస్‌రోడ్డు, సీతానగరం, ఏ.కే.నగర్ కాలనీల్లోని వరద బాధిత కుటుంబాలకు బుధవారం ఎన్నారై వాసవి అసోసియేషన్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు డా.ఎస్.ఎల్.కాంతారావు, రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ కమిటీ సభ్యుడు సూర్యనారాయణ, ఎన్నారై వాసవి అసోసియేషన్ సభ్యులు ఎస్.రంగారావు, ఎస్.కృష్ణవేణి, ఎల్.ఎన్.రావు తదితరుల చేతులమీదుగా నిత్యావసర సరుకులను, టార్పాళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 300ల మంది గోదావరి వరద బాధిత కుటుంబాలకు ఈ సహాయాన్ని అందించారు. డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. ఇటీవల గోదావరి వరద బాధితులకు రూ.5500 నిత్యావసర కిట్‌లను, 100కు పైగా టార్పాళ్ళను అందించామని ఆయన అన్నారు. సున్నంబట్టి గ్రామంలోని వరద బాధితులకు 20 టార్పాలిన్‌లను అందించమని దుమ్ముగూడెం తహసిల్దార్‌కు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ పాల్గొన్నారు.

# మధిరలో కలెక్టర్ అభివృద్ధి పనులు పరిశీలన

*మధిర, ఆగస్టు 3, ప్రభాతవార్త :*

మధిర మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ విపిగౌతమ్ బుధవారం పరిశీలించారు. రోంపిమల గ్రామంలో దళితబంధు కింద ఎంపికైన లబ్దిదారులకు అందించిన వాహనాలు ఇతర అంశాలపై లబ్దిదారులతో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. అక్కడినుండి మధిరపట్టణంలోని డిగ్రీ కళాశాల ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న 100పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం మదజర అంబర్పేట చెరువు అభివృద్ధి పనులను,సమీకృత మార్కెట్ సముదాయ నిరానమణ పనులను పరిశీలించి అధికారులకు గుత్తేదారుకు నాణ్యత ప్రమాణాల విషయమై పలు సూచనలిచ్చారు. అనంతరం ఆర్వీ క్లాంపెక్స్ దగ్గర ఆర్ అండ్ బి ప్లైఓవర్ కింద ఉన్నఏర్పాటు



చేసినచిల్డ్రన్ పార్క్‌ని పరిశీలించి ఆయనచిన్న పిల్లలు ఆడుకునేందుకు వీలుగా మరిన్నిరక్షణచర్యలతో కూడిన సూచనలు చేశారు. అలాగే ఆర్వీకాంప్లెక్స్ప్రాంతంలో ఉనినన అర్ అండ్ బి కింద గార్డెనింగ్ చేసేందుకు వీలైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ అంబటి రమాదేవిని మున్సిపల్ ఏఈని ఆదేశించారు. పట్టణంలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులను ప్రజలకు ఆటంకం లేకుండా త్వరితగతినపూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్ పర్సన్



మొండితోక లత పర్యవేక్షణతో స్వచ్ఛ మధిర పనులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రతిపాదిత పనులన్నింటిని వేగవంతంగా పారదర్శకంగాపూర్తి చేయాలని ఆయన వారికి సూచించారు. జిల్లా కలెక్టర్ మధిరలో పర్యటించిన క్రమంలో వైఎస్ఆర్టీపి జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షులు మస్తాన్‌పాషా ఆయనను కలిసి ధరణిపోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలనికోరారు.




## 'అయితం'ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*మధిర,ఆగస్టు 3, ప్రభాతవార్త :*



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయితం వెంకటేశ్వరరావు (93)ను బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఖమ్మంలోని అయితం నివాసంలో ఆయనను కలిసిఆయన యోగక్షేమాలు తెలుసుకున్నారు. మాజీమండల అద్యక్షులు జవ్వాజి ఆనందరావు, డీసీసీ కార్యదర్శి అప్పారావులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసంజరిగిన పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75ఏళ్లు జరుగుతున్న నేపథ్యంలో సంబురాలు జరుపుకుంటున్న శుభతరుణంలో ఈయనను సన్మానించుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాల వెంకటరవి,రావుట్ల పుల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలకు తరలిరండి: భాగం

*చింతకాని,ఆగస్టు 3, ప్రభాతవార్త :*

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దేశంలో పెదలు, సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు పట్ల ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ దేశ సంపద కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం చేస్తుందనిసీపీఐరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగంహేమంతరావు విమర్శించారు. మంగళ వారం వైరాలో ఈ నెల 5,6,7వ తేదీలలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలు విజయాన్ని కాంక్షిసూనత నాగిలిగొండ, ప్రొద్దుటూరు గ్రామాలలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మోడీ 8సంవత్సరాలలో



ఎప్పుడు చేయని అప్పులను దేశ ప్రజలపై మోపారన్నారు. లాబాల్లో ఉన్న ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేట్ రంగానికి కట్టబెడుతుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వాగ్దానాలు చేయడమే తప్ప అమ లులో చిత్తశుద్ధి ప్రదర్శించటం లేదన్నారు. దనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐని ఆదరించాలన్నారు. ఈ నెల 5,6,7వ తేదీలలో వైరాలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడినడ, కొండపర్తి గోవింద రావు, ఏపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్,మండల కార్యవర్గ సభ్యులు పదిమెల వెంకటనర్సయ్య, నాగిలిగొండ,ప్రొద్దుటూరు శాఖ కార్యదర్శులు విజయ్, తాళ్ళపల్లి అజయ్‌కుమార్, నాయకులు ఎస్‌కె జాన్, శ్రీను, రమేష్, కొండా కోటయ్య,

## ప్రసాద్ కుటుంబానికి బొమ్మెర పరామర్శ



*చింతకాని, ఆగస్టు 3, ప్రభాతవార్త :*

మండల పరిధిలో తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన ఉసికల వరప్రసాద్ కుటుంబాన్ని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మధిర నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.దశదిన ఖర్మ కు హాజరై ఆయనచిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతే కాకుండాఆయన కుటుంబ సభ్యులకు ఆధైర్యపడవద్దని, మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. ఇద్దరు కూతుర్లను చదువు విషయంలో సహాయపడేలా అందు బాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుపల్లి శ్రీను, కోటేశ్వరరావు, దర్శ బాలకృష్ణ, గ్రామ నాయకులు నివాళులర్పించారు.

# స్వచ్ఛంద సంస్థలు నిరుపేదలకి కొండంత అండ

*చింతకాని,ఆగస్టు 3, ప్రభాతవార్త :*

చింతకాని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బంధన్ స్వచ్ఛంద సంస్థ లాగా ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఒంటరి మహిళలకు నిరుపేదల మహిళలకు కొండంత అండగా నిలుస్తున్నాయని డిప్యూటీ తహాశీల్దార్ అరుణరెడ్డి తెలిపారు. మంగళవారం బంధన్ స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన ఒంటరి మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ....ఇప్పటివరకు వందల వేల సంఖ్యలో కుట్టుమిషన్ లే కాకుండా అనేక రకాల వృత్తి నైపుణ్యం కలిగిన వాటిల్లో వ్యాపారాలు



నిమిత్తం ట్రైనింగ్ ఇచ్చి ఉచితంగా వస్తువులు పంపినీ చేయడం అనేది చాలా గొప్ప విషయమన్నారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు పేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తున్నాయని ఆమె తెలిపారు. ట్రైనింగ్ తీసుకున్న ప్రతి మహిళలు కుట్టు మిషన్‌లు అందుకున్న తర్వాత వాటిని ఆర్థికంగా బలపడేలా ఉపయోగించాలన్నారు.మహిళలకు వ్యాపారా నిమిత్తం అనేక రకాల వస్తువులు పంపిణీ చేయడం స్వచ్ఛంద సంస్థలకు మాత్రమే సాధ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పివో మల్లెల రవీంద్రప్రసాద్, పంచాయితీ కార్యదర్శి ఎస్‌కె సైదులు, బంధన్ స్వచ్ఛంద సంస్థ ఏరియా సూపర్‌వైజర్ వాక్కుడోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

*చింతకాని,ఆగస్టు 3, ప్రభాతవార్త :*



ప్రస్తుత పరిస్దితుల్లో సీజనల్ వ్యాధుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చింతకాని ఆయర్వేద వైద్యాధికారి డా॥ డి పూజిత అన్నారు. బుధవారం రామకృష్ణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా॥ పూజిత మాట్లాడుతూ..... మన ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాల,నిల్వ ఉంచిన నీటిలో దోమలు చేరి మనకు మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, విషజ్వరాలు సోకి అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

విద్యార్థులు రోఉ బోజన సమయంలో చేతులు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం పల్లె దవాఖానా డా॥ వి నీహారిక, పాఠశాల ప్రధానోపాద్యాయులు కె కృష్ణ, ఫార్మసీలు ఫార్మాసిస్ట్ బి శ్రీనివాస్, పి సునీల్‌కుమార్, ఏఎన్ఎం బి జయమ్మ, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## 8న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

*పాలకుర్తి, ఆగస్టు3, ప్రభాతవార్త:*

ఈనెల 8నజరిగే రజక వృత్తిదారుల సమస్యలుపరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదార్, పాలకుర్తి మండల అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో కరపత్రం ఆవిష్కరించారు. రజకులకు రజకబంధు ఏర్పాటు చేయాలని, 50సంవత్సరాలు నిండిన రజకులకుపెన్షన్ ఇవ్వాలని, రజకులకు ఉచిత విద్యుత్‌పథకాన్ని ఎల్టి2 నుంచి ఎల్‌టి 4కు మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిట్యాల వెంకన్న, మచ్చసంపత్, చిట్యాలసోమన్న, చిట్యాల మధు, మచ్చ సోమయ్య, యాదగిరి పాల్గొన్నారు.

## మునుగోడులో గెలిచేది కాంగ్రెస్‌పార్టీనే..

*బచ్చన్నపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:*

బచ్చన నపేటలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్‌నాయకులు దగ్ధం చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం చాలా బాధాకరమని, పార్టీ అన్నివిధాల అవకాశం ఇచ్చిందని, సోనియాగాంధీ తెలంగాణ తల్లిని ఈడీ దర్యాప్తు సంస్థలతో ఇబ్బందులు పెడుతుంటే గాంధీ కుటుంబం ఉండకూడదు అని కుట్ర పూరితంగా వేధిస్తున్న బీజేపీలోకి వెళ్లడం నమ్మకద్రోహం ఇంకొకటి ఉండదన్నారు. కాంగ్రెస్‌పార్టీ సముద్రం లాంటిదని, ఒక్కడు పోతే పార్టీకి నష్టం ఏంలేదన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్‌పార్టీ అన్నారు. కార్యక్రమంలో వంచ వెంకట్‌రెడ్డి, కోడూరి మహత్మాచారి, దేవరకొండ రమేష్, అల్వాల రమేస్, దాచెపల్లి రాజయ్య పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ..

*పాలకుర్తి, ఆగస్టు3, ప్రభాతవార్త:*

ఈనెల 8,9,10వ తేదీల్లో జరిగే ఛలో ఢిల్లీకరపత్రాన్ని బుధవారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు సమక్షంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర యూత్ జేఏసీ కో-ఆర్డినేటర్ వడ్డె ఎల్లన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ అసెంబ్లీలోఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టకుండా బీజేపీ ప్రభుత్వం నాన్చుడు ధోరణి చేస్తుం దన్నారు. పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాన్ని చేపడుతన్నట్లు తెలంగాణ సమాజం హాజరైవిజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.




## రామ్మూర్తి మృతికి ఎమ్మెల్యే సంతాపం

*ములకలపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

మండలంలోని సీనియర్ జర్నలిస్టు పువ్వాల శ్రీనివాస్ తండ్రి పువ్వాల రామ్మూర్తి అనారోగ్యంతో మృతి చెందగా పార్థీవ దేహాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. పూలమాల వేసి కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. ఆరి వెంట మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, రైతు సమన్వయ అధ్యక్షుడు నాగళ్ల వెంకటేశ్వర్లు, శనగపాటి సీతారాములు, వజ్రపు ఉమేష్, సురభి రాజేష్, గుంటూరు కృష్ణలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కుమార్తె వివాహ శుభలేఖలు పంపిణీ

*కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



గడియారాలను అందజేస్తున్న నాయకులు

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ కుమార్తె వివాహం సందర్భంగా రామవరం నాగయ్యగడ్డ ఏరియాలో శుభలేఖలు పంపిణీ కార్యక్రమాన్ని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆగస్టు 12వ తేదీన వివాహం, 17వ తేదీన ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్‌లో రిసెప్షన్ ఉన్నందున వేడుకలో పాల్గొనాలని వారు వివాహపత్రికలతో పాటు గడియారాలను అందించారు. ఈ కార్యక్రమంలో గౌస్, సత్తార్‌పాషా, మజీద్, బత్తిని రాజశేఖర్, ఎండీ రహీం, కవిరాజు, సలీం, కోల ఎల్లయ్య, నరేష్, రాము, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో వైద్య శిబిరం

*కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

మండలంలోని పెనుబల్లి గ్రామ పంచాయతీలో సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏరియా జీఎం నరసింహారావు ఆదేశాల మేరకు జీకేవోసీ సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ ఇందు పాల్గొని 65 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ రెడ్డి శ్రీను, పంచాయతీ సెక్రటరీ నర్మద, ఎంపీటీసీ భూక్యా రుక్మిణి, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

## బస్తీ దవాఖానాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

ఈ నెల 10వ తేదీ నాటికి కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీల్లో బస్తీ దవాఖానాలు ప్రారంభించే విధంగా చర్యలుచేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ మున్సిపల్‌కమిషనర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మున్సిపల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇల్లెందు, మణుగూరు మున్సిపాలిటీల్లో కూడా బస్తీ దవాఖానాలు ఏర్పాటుకు భవనాలను గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. కరకవాగులో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయడం పట్ల కమిషనర్‌ను అభినందించారు.



ఇంటింటి నుంచి తడి, పొడి వ్యర్థాలు సేకరణకు వార్డుల వారీగా జవాన్లకు లక్ష్యాన్ని కేటాయించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యంపై ప్రజారోగ్యశాఖ ఈఈకి, కాంట్రాక్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, పట్టణ ప్రగతి ప్రత్యేక అధికారులు అర్జున్, డాక్టర్ పురంధర్, ఆలీం, కమిషనర్లు శ్రీకాంత్, అంకుషావలి, మాధవి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్ మనాక్‌లో అందరూ భాగస్వాములు కావాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*




విద్యార్థులను బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇన్‌స్పైర్ మనాక్‌ను వేదికగా ఉపయోగించుకోవాలని జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు అన్నారు. బుధవారం కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో సైన్స్, గణితం టీచర్లకు ఇన్‌స్పైర్ మనాక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నతనం నుంచే విద్యార్థులకు నూతన అన్వేషణల పట్ల అవగాహన కల్పించాలన్నారు. దీనివల్ల వారిలో శాస్త్రీయ వైఖరులు, అభిరుచులు కలుగుతాయన్నారు. ముందుగా ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ ఏడాది ఇన్‌స్పైర్‌లో అవార్డు పొందిన వారికి ఐఐటీ, ఎన్ఐటీలో రెండుశాతం రిజర్వేషన్లు కల్పిస్తారన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. జిల్లాస్థాయిలోఎంపికైన ఒక్కొక్క విద్యార్థికి రూ.10 వేలు లభిస్తాయని, రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారికి రూ.20 నుంచి రూ.30 వేల వరకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు సంపత్‌కుమార్, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## మాచినేనిపేట తండాలో చోరీ

**- రూ.2 లక్షలు అపహరణ**

*జూలూరుపాడు, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



మండలంలోని మాచినేనిపేట తండాకు చెందిన లకావత్ లచ్చు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. నగదు సుమారు రూ.2 లక్షలతో పాటు బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. లచ్చునాయక్ తన ఆర్యతో కలిసి ఇంటికి తాళం వేసి సోమవారం ఉదయం ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ వైద్యం అనంతరం తిరిగి బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చే సరికి ఇంటిముందు తాలం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించిన యజమాని లచ్చు ఈ విషయాన్ని పోలీసులు తెలియజేశారు. ఘటనా స్థలానికిచేరుకున్న సీఐ వసంత్‌కుమార్ వివరాలు అడిగి తెలుసుకొని క్లూస్ టీం రంగంలోకి దింపి ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## సోయం వీరస్వామి మరణం పార్టీకి తీరని లోటు

**-సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

**-వివిధ పార్టీ నాయకులు నివాళులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం భీమవరం గ్రామానికి చెందిన మారాయిగూడెం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సీపీయం పార్టీ సీనియర్ నాయకులు సోయం వీరస్వామి మరణం సీపీయం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటు అని సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. బుధవారం భీమవరం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన సోయం వీరస్వామి మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ .. 1990 నుండి సీపీయం పార్టీలో సభ్యత్వం తీసుకుని రైతు సంఘం మండల కమిటీ సభ్యుడిగా సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యుడిగా పేద ప్రజల పక్షాన పనిచేసి మారాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మంచి పేరు సంపాదించిన వీరస్వామి లేని లోటు తీరనిదని అన్నారు. 2007 జనవరి 29న జరిగిన పోలవరం, పోడుభూముల ఉద్యమాల్లో పాల్గొని పోలీసు కేసులను ఎదుర్కొంటూ 15 సంవత్సరాల పాటు పేదల పక్షాన ఉండి కోర్టులకు తిరుగుతూ మనోధైర్యం కోల్పోకుండా



పోడు రైతుల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు వీరస్వామి అని అన్నారు. ఈ సందర్భంగా వీరస్వామి మృతదేహంపై ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరస్వామి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జె.రమేష్, యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, సరియం కోటేశ్వరరావు, మర్మం చంద్రయ్య, సరియం రాజమ్మ, బొల్లి సూర్యచంద్రరావు, యలమంచి శ్రీనుబాబు, కాక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మృతిచెందిన సీపీయం పార్టీ నాయకుడు వీరస్వామి మృతదేహాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు, ఎమ్ఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోయం జోగారావు, స్థానిక సర్పంచ్ తొడెం తిరుపతిరావు, మాజీ సర్పంచ్ రేసు వీరస్వామి, జీ.ఎస్.పీ నాయకుడు వర్సా ముద్దారాజు, ఉపసర్పంచ్ అపకా గోపాలరావు, పెనుబల్లి ప్రసాద్, సరియం ప్రసాద్, పోడు వీరస్వామి, తదితరులు నివాళులర్పించారు.

# ఎస్సీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల పరిశీలన

<u>కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>

ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్పోరేట్ కళాశాల ప్రవేశాలకు మొదటి విడత సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ప్రియదర్శిని కళాశాలలో నిర్వహజంచారు. మొత్తం 129 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరిలో 105 మంది పాల్గొని తమ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకున్నారు. అనంతరం వారికి డీఎస్సీడబ్ల్యూవో వెంకటేష్ అలాట్‌మెంట్ ఆర్డర్లను అందించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవి, మైనార్టీ అధికారి సంజీవ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సురేందర్‌లు పాల్గొన్నారు.



## నాగారంలో తల్లిపాల వారోత్సవాలు

<u>పాల్వంచ రూరల్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>



మాట్లాడుతునన సూపర్‌వైజర్ అనసూర్య

మండలంలోని జగన్నాథపురం సెక్టార్ నాగారం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ అనసూర్య పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ముర్రుపాలే బిడ్డకు మొదటిటీకా అని, పుట్టిన వెంటనే గంటలోపే బిడ్డకు ముర్రుపాలు తాగించేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఎలాంటి ఆహారం తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అనుబోస్‌లో హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన శిక్షణ

<u>పాల్వంచ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>




హార్ట్‌ఫుల్‌నెస్ కరపత్రాలనుల ందజేస్తున్న దృశ్యం

స్థానిక పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులకు మణుగూరుకు చెందిన హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానం మెంబర్ రమణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్యానాన్ని కొనసాగించడం వల్ల ఒత్తిడిని తగ్గించుకోవచ్చని, మనస్సును ప్రశాంతంగా, నిర్మలంగా ఉంచుకోవచ్చన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ తన భావాలను వారితో పంచుకున్నారు. కళాశాల చైర్మన్ భరత్‌కృష్ణ, ప్రిన్సిపల్ ఎన్‌వీ సుబ్బారావులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగుల హక్కుల రక్షణకై లైజన్ అధికారిని వెంటనే నియమించాలి

<u>కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>



వినతిపత్రం ఇస్తున్న బీసీ ఉద్యోగులు

సింగరేణి సంస్థలో బీసీ ఉద్యోగులు అన్నింటా తామై ముందుండి సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్న బీసీ వర్గానికి సింగరేణి యాజమాన్యం తమపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, తమకు చెందాల్సిన హక్కుల్ని దాటవేస్తూ బీసీ ఉద్యోగుల్లో నిరాశను మిగిల్చిందని, తమ సమస్యల పరిష్కారానికి ఒక లైజన్ అధికారిని నియమించాలని నాయకులు కోరారు. ఈ మేరకు బీసీ ఉద్యోగులు ఏరియా జీఎం నరసింహారావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. లేకుంటే సంస్థ వ్యాప్తంగా ఉన్న బీసీ ఉద్యోగులు అందరూ సంఘటితమై తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని ఉద్యోగుల సంఘం తరఫున ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రామకృష్ణ, సత్యనారాయణ, వంగా వెంకట్, కాపు కృష్ణ, విజయగిరి శ్రీనివాస్, శంకర్, రవి, రామకృష్ణ, మల్లయ్య, పీఎస్ఎన్, లవన్‌కుమార్, ఆనంద్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## చాతకొండ పంచాయతీలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు

<u>లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>



మొక్కలను పరిశీలిస్తున్న సర్పంచ్ బాదావత్ అనూష

మండలంలోని చాతకొండ పంచాయతీలో బృహత్ పల్లె ప్రకృతి వనం స్థలాన్ని సర్పంచ్ బాదావత్ అనూష ఆధ్వర్యంలో చదును చేయించారు. ఈ సందర్భంగా ఆ స్థలంలో మొక్కలు నాటారు. రాబోయే కాలంలో బృహత్ పల్లె ప్రకృతి వనంలో అధిక సంఖ్యలో మొక్కలు నాటి చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని గ్రామ ప్రజలకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, సెక్రటరీ వంశీకృష్ణ, వార్డు సభ్యులు రావు ప్రమీల, మందా కమలయ్య, ఎన్‌ఆర్‌ఈజీఎస్ వీసీ, ఏపీవో, టీఏలు పాల్గొన్నారు.

# సున్నం రాజయ్య రెండవ వర్ధంతి

<u>ములకలపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>

మండలంలోని సీపీఎం కార్యాలయంలో సున్నం రాజయ్య రెండవ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా కార్యవర్గ సభ్యురాలు జ్యోతి పాల్గొని నివాళులర్పించారు. రాజయ్య ఎమ్మెల్యేగా శాసనసభలో అనేక ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి నిలదీసే వారిని పార్టీ నాయకుడిగా అనేక వర్గ పోరాటాలకు నాయకత్వం వహించి గిరిజన సమస్యలపై నిరంతరంగా ఆందోళన పోరాటాలు నిర్వహించే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ, ముదిగొండ రాంబాబు, ఊకంటి రవికుమార్, వెంకట్రావ్, వెంకటేశ్వర్లు, కాంతారావులు పాల్గొన్నారు.






## బెటాలియన్ ఉద్యోగి అతివేగం కారణంగా ఆశావర్కర్‌కు తీవ్ర గాయాలు

<u>లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>

మండలంలోని చాతకొండ పంచాయతీ బెటాలియన్‌లో పనిచేసే ఉద్యోగులు కొందరు తమ వాహనాలు అతివేగంగా నడపటం వల్ల స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారులకు తెలిపినా అదే పరిస్థితి నెలకొంది. మంగళవారం రోజు ఉదయం బెటాలియన్ ఉద్యోగి అతి వేగంగా బైక్ నడపటంతో ఆశా వర్కర్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.



## వీఆర్‌ఏల నిరవధిక సమ్మెకు సీపీఐ మద్దతు

<u>కొత్తగూడెం టౌన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>



రోడ్లు ఊడ్చి నిరసన తెలుపుతున్న వీఆర్‌ఏలు

గత పది రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న వీఆర్‌ఏల నిరసన దీక్ష శిబిరాన్ని సీపీఐ జిల్లా నాయకుడు, కౌన్సిలర్లు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ దీక్షా శిబిరాన్ని జిల్లాకార్యవర్గ సభ్యుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... వీఆర్‌ఏలు చేస్తున్న న్యాయబద్ధమైన సమ్మెకు సీపీఐ అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మునిగడప వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్, కౌన్సిలర్‌బోయిన విజయ్‌కుమార్, నాగుల మీరా, నేరెళ్ల శ్రీనివాస్, రాచర్ల సర్వేష్, బత్తుల నాగరాజు, సుందర్‌పాల్, వీఆర్‌ఏల జిల్లా కమిటీ నాయకులు జావీద్ పాషా, లకావత్ రవి, గుగులోత్ రమేష్, దవల్‌రాజు, పుల్లమ్మ, బేగం పాల్గొన్నారు.

## గడ్డిమందు పిచికారి

<u>కొత్తగూడెం టౌన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>



గడ్డిమందును పిచికారి చేయిస్తున్న కౌన్సిలర్ రాజకుమారి

వర్షాకాలం దృష్ట్యా గడ్డిమందును మున్సిపాలిటీలోని 16వ వార్డులోని న్యూ గొల్లగూడెంలో పిచికారి చేయించారు. కలెక్టర్ ఆదేశానుసారం కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి దగ్గరుండి గడ్డిమందును స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు జవాన్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## మూకమామిడిలో తల్లిపాల వారోత్సవాలు

<u>ములకలపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:</u>



మండలంలోని మూక మామిడి పంచాయతీలో తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్య తను వివరించారు. ముర్రుపాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ నాగమణి, ఏఎన్‌ఎం సుష్మ, అనీత, వైస్ సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ తులసి, పంచాయతీ సెక్రటరీ అరుణ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, రాధ, జయ, విజయ, మహాలక్ష్మి, ఆదిలక్ష్మిలు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో భారీ వర్షం

**- వరదకు కొట్టుకు పోయిన పంట పొలాలు**



*చంద్రుగొండ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

అర్ధరాత్రి మద్దెల దరువు అన్నట్లు మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని కొన్ని ఇండ్లలో నీళ్లు చేరడంతో పాటు పంట చేలు వరదకు కొట్టుకుపోయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మంగళవారం అర్ధరాత్రి కుండపోత వర్షం దాదాపు రెండు గంటల నుంచి మూడు గంటలకు పైగా రావడంతో తెల్లవారి సరికల్లా అన్నదాతలు ఆశలన్ని అడిఆశలు అయ్యాయి.



రోజు మాదిరిలాగే ఉదయాన్నే రైతులు తమ పంట పొలాలను చూసుకునేందుకు వెళ్లిన వారికి కొట్టుకుపోయిన పత్తి చేలు, దొండ, కాకర, మిర్చి నారు మడులు వరదకు కొట్టుకుపోవడం వాటిని చూసిన అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఏడాది అన్ని అనుకూలంగా వర్షాలు కోరవడంతో ఒకేసారి పత్తి మొలవడంతో పాటు జిల్లాలోనే అధిక వర్షం కురిసినప్పటికీ చంద్రుగొండ మండలంలోని రైతులకు అనుకూలంగా వర్షాలు కురవడంతో పత్తితో పాటు పలు రకాల పంటలు ఏపుగా ఎదుగుతున్నాయి అనుకుంటున్న సమయంలో రాత్రి వచ్చిన వాన అన్నింటినీ నేలమట్టం చేసిందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.



మండలంలోని గానుగపాడులో పనితి భాస్కర్ అనే దివ్యాంగ కౌలు రైతు తను వేసిన రెండెకరాల భూమిలో కూరగాయలు వేశాడు. రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టి వేసిన పంట వర్షానికి కొట్టుకుపోవడంతో ఏం చేయాలో తెలియక ఆవేదన చెందుతున్నాడు. అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్, కుంజా వెంకటేశ్వర్లు, ప్రసాద్ రాజు, శ్రీను, ఇంజం చింటు, వెంకటేశ్వర్లు, రామారావు, కాంతారావుతో పాటు మరికొందరు రైతుల పత్తి పంట సైతం వరదతాకిడీకి కొట్టుకుపోయినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ఇప్పించాలని వారు కోరుతున్నారు.

**- ఉన్నదంతా ఖర్చు పెట్టాను : కౌలు రైతు భాస్కర్**

నాకు వ్యవసాయ భూమి లేదు. నేను వ్యవసాయం చేస్తున్న సమయంలో ప్రమాదశాత్తు రెండుకాళ్లు విరిగాయి. నాకు ఉన్న భూమిని అమ్ముకొని ప్రాణాలు కాపాడుకున్న కానీ కాళ్లు వంకర రావడంతో సరిగా పనిచేయలేక పోతున్న నా భార్య సాయంతో మా గ్రామానికి చెందిన మరో రైతు నుంచి రెండు ఎకరాలు కౌలు భూమిని తీసుకొని కూరగాయలు సాగు చేశాను. ఇప్పటికే రూ.లక్ష పెట్టుబడి అయింది. మరికొద్ది రోజుల్లో ఆసరాగా వస్తుందనుకున్న ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో అర్ధరాత్రి కురిసిన భారీ వర్షంతో అంతా కొట్టుకుపోయింది. ప్రభుత్వం నన్ను ఆదుకోవాలి.

# వరద ముంపు బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

**- ప్రతిబాధిత కుటుంబానికి రూ.10వేలు నగదు బ్యాంక్ ఖాతాలో జమ**

**- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు03:*

వరదముంపు ప్రాంత బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని, ప్రతి బాధిత కుటుంబానికి రూ.10వేలు బ్యాంక్‌ఖాతాలో జమచేయడం జరుగుతుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇటీవల వరదముంపు ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని వరద బాధితులకు భరోసానిచ్చారని, ఇచ్చిన మాటప్రకారం తక్షణ సహాయం రూ.10వేలు బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలలకు 25కిలోల చొప్పున బియ్యం, పలురకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తుందన్నారు. ముంపు ప్రాంతాల ప్రజల తరుపున ప్రభుత్వవిప్ రేగా కాంతారావు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని పినపాక మండలంలో 1353, అశ్వాపురం మండలంలో 1535, మణుగూరు మండలంలో 392, బూర్గంపాడు మండలంలో 7108 కుటుంబాలకు వారి ఖాతాల్లో రూ.10వేలు జమచేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. రెండు, మూడు రోజుల్లో అందరి ఖాతాల్లో నగదు జమకానుందన్నారు. మరోవైపు రాజ్యసభసభ్యులు బండి పార్థసారధిరెడ్డి సహకారంతో పినపాక నియోజకవర్గంలోని గోదావరి ముంపు ప్రాంత కుటుంబాలకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఏఐవైఎఫ్ ఖమ్మంజిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం

**అధ్యక్షుడిగా ఎం.డి.గౌస్‌పాషా, కార్యదర్శిగా నానబాల రామకృష్ణ**

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 3*

యువతకు గత ఎన్నికల సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధినేని కర్ణకుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక బైపాస్ రోడ్డు నందు గల గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా నూతన కమిటీ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ ఏఐవైఎఫ్ ఖమ్మంజిల్లా





నూతన కమిటీని తెలియజేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య 24వ మహాసభలు ఆగస్టు 1వ తేదీన స్థానిక రోటరీనగర్ సిటీ ఫంక్షన్ హాల్‌నందు జరిగాయని ఈ మహాసభలో 12 మంది కార్యవర్గ సభ్యులు 52 మంది కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, కార్యదర్శులుగా రెండవసారి ఏకగ్రీవంగా యం.డి.గౌస్‌పాషా, నానబాలరామకృష్ణలు ఎన్నికైనారని తెలియజేశారు. అదేవిధంగా కమటీ సభ్యులుగా, ఉపాధ్యక్షులుగా భూక్యా రవిందర్, ఉసికల రవి, గణపారపు ఉపేందర్, మునిగే కోటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శులుగా కటుకూరి సతీష్‌రెడ్డి, పల్లెబోయిన ఉపేందర్, బండి ఉపేందర్, మూసం యుగంధర్, జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శిగా యం.శ్రావణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అబ్బూరి మహేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత పట్ల అనుసరిస్తున్న విధానాలపై ఉద్యమాలు చేపడతామని పాలకులకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.

# కమణీయం .. రమణీయం.. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# సున్నం రాజయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

**-ఘనంగా మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ద్వితీయ వర్ధంతి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



పేద ప్రజల నాయకుడు మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీయం పార్టీ సీనియర్ నాయకులు మరియు డీసీసీబీ మాజీ చైర్మన్ యలమంచి రవికుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య రెండవ వర్ధంతి సభ ములకపాడు గ్రామంలో ఉన్న యలమంచి సీతారామయ్యభవన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సున్నం రాజయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మర్మం చంద్రయ్య అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో యలమంచి రవికుమార్ మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గానికి మూడు సార్లు శాసనసభ్యుడుగా ఎన్నికై గిరిజన, గిరిజనేతర ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసిన నాయకుడు సున్నం రాజయ్య అని కొనియాడారు. మచ్చలేని నాయకుడు రాజయ్యను స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం యువత ఉద్యమాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శ్రీకృష్ణ, శ్రీనివాస్, ఎం.డీ.మహ్మద్‌భేగ్, సాయిరెడ్డి, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, గుడ్ల తాతారావు, కాక కృష్ణ, కల్లూరి లక్ష్మయ్య, తెల్లం ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**-తూరుబాకలో**

మండల పరిధిలోని తూరుబాక సీపీయం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ద్వితీయ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు బొల్లి సూర్యచంద్రరావు తదితర నాయకులు మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏజెన్సీలో అనేక భూ పోరాటాలు, తునికాకు కార్మికుల కోసం పోరాటాలు, ఏజెన్సీని ముంచే పోలవరం నిర్మాణం ఆపాలని, మహాపాదయాత్ర చేసిన నాయకుడు సున్నం రాజయ్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తూరుబాక శాఖ కార్యదర్శి కుమ్మరికుంట సాంబశివరావు, ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ, గంప నాగిరెడ్డి, చెలికాని వెంకన్న, చిలిమి ఈశ్వర్‌రెడ్డి, బొల్లి నాగేశ్వరరావు, బొల్లి సాయిబాబు, కుమ్మరికుంట ప్రవీణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.






## 6న జరిగే మెడికల్ క్యాంపు జయప్రదం చేయండి

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 3

ఈనెల 6న శనివారం ఖమ్మం మంచికంటి హాల్‌లో ఉచిత మెడికల్ క్యాంపు జరుగుతుందని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వై.విక్రమ్, బివికె ట్రస్ట్ ఛైర్మన్ వై.శ్రీనివాసరావు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ఉచితంగా బిపి, షుగర్ సమస్యలకు అనుభవజ్ఞులైన డాక్టర్లు పర్యవేక్షణలో మెడికల్ క్యాంపు జరుగుతున్నదని తెలిపారు. వీటితో పాటు మరికొన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని వాటిని ఉపయోగించుకోవాలని వారు కోరారు. గత ఐదు సంవత్సరాలుగా నిరంతరంగా ఉచిత మెడికల్ క్యాంపు నడుస్తుందని, వేలాది మంది పేషెంట్లు ప్రతినెలా వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. సీనియర్ డాక్టర్ల పర్యవేక్షణలో మెడికల్ క్యాంపు జరుగుతుందని, ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

### వేణుగోపాల్‌నగర్‌లో ఘనంగా తల్లిపాలవారోత్సవాలు

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 3



తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. బిడ్డ శరీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండి పదార్థాలు, ప్రొటీన్లు, విటమిన్ల వంటి పోషకాలన్నీ తల్లిపాలలో సమతూకంలో ఉంటాయని అంగన్‌వాడీ టీచర్స్ పి.పద్మ, యం.భూలక్ష్మి, రహిమసుల్తానాలు అన్నారు. తల్లిపాలు వారోత్సవాలు బల్లేపల్లి సర్కిల్‌లోని వేణుగోపాల్‌నగర్ 1, 3 అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు తల్లులతో ర్యాలీ, అంగన్‌వాడీ భవనంలో పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాన్పు తర్వాత మొదటి రెండు మూడురోజుల్లో వచ్చే ముర్రుపాలు చాలా ముఖ్యమైనవి అని భావి ఆరోగ్యానికి తొలిబీజం వేసేవి ఇవేనని ఇవి ఒక రకంగా తొలి టీకా లాంటివి అని ఇందులో ఉండే ఇమ్యునోగ్లోబిలిన్లు బిడ్డ రోగనిరోధక శక్తి పెంపొందించటానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ పాలు ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతాయని, ఐదారు రోజులకు పాలు కాస్త పలుచబడినప్పటికీ వాటిలో కొవ్వులు, లాక్టోజ్ బాగా ఉంటాయి అని, అవి బిడ్డకు మరింత శక్తినిస్తాయి. రెండు వారాల తర్వాత తల్లిపాలలో 90శాతం నీరు 8శాతం పిండి పదార్థాలు, కొవ్వులు, ప్రోటీన్లు.. 2శాతం ఖనిజాలు, విటమిన్లు ఉంటాయి వారు తెలిపారు. ఇలా బిడ్డ అవసరాలకు అనుగుణంగా మారిపోయే తల్లిపాలను మించిన ఆహారం మరొకటి ఉండదని అన్నారు. డబ్బా పాలు వద్దు.. తల్లిపాలు ముద్దు మన నినాదం కావాలని.. ప్రపంచంలో తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. తల్లిపాలు అందని కారణంగా మన దేశంలో నిమోనియా, నీళ్ల విరేచనాలతో ఏటా లక్ష మంది పిల్లలు చనిపోతున్నారని.. ఈ నష్టాన్ని ఆపడం మన చేతుల్లోనే ఉంది. దీనికి ఎలాంటి అదనపు ఖర్చు అవసరం కూడా లేదు. బిడ్డకు తల్లిపాలు పడితే చాలు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రహీంబీ, ఆశ కార్యకర్త ఈశ్వరమ్మ, గర్భిణీ మహిళలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సంఘం 2వ మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 3



తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఖమ్మం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు సత్తెనపల్లి శ్రీను అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 16వ తేదీన జరగనున్న ఖమ్మం జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నా రజకుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతగా ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రజకులకు రజక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి రజక సొసైటీలకు 15లక్షల రుణం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, దేవాలయాల్లో, విద్యాసంస్థల్లో ఉన్న దోభీ కాంట్రాక్ట్ పనులు రజకులకు ఇవ్వాలన్నారు. రజకుల సమస్యలపై ఈనెల 8న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా ఈ నెల 16న తెల్దారుపల్లి స్టేజి వద్ద జరగనున్న ఖమ్మం జిల్లా రజక వృత్తిదారుల సంఘం ద్వితీయ మహాసభలకు జిల్లాలో ఉన్నటువంటి రజకులందరూ పెద్దఎత్తున తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శులు నెల్లుట్ల వెంకన్న, దోనకొండ ముత్తయ్య, బొడ్డు పద్మ, బీరెల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## 10వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

రఘునాథపాలెం ఆగస్టు 3 ప్రభాతవార్త



వీఆర్ఏలు ముఖ్యమంత్రి హామీల అమలుకై తలపెట్టిన నిరవధిక సమ్మె రఘునాథపాలెంలో బుధవారం నాటికి 10వ రోజుకు చేరుకున్న సందర్భంగా రఘునాథపాలెంలో వీఆర్ఏలు రోడ్లు ఊడవటం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ అమరం రాము, మండల అధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి నాగరాజు, యశోధ, విజయ, బోదుల్‌సాహెబ్, ఉపేందర్, మక్బుల్, వివిధ గ్రామాల, రఘునాథపాలెం వీఆర్ఏలు పాల్గొన్నారు. అందరూ కలిసి పే స్కేల్ జి.ఒ. అమలు చేసే వరకు నిరవధిక సమ్మెలో కొనసాగుతామని మండల అధ్యక్షులు నారపాక వెంకటరమణ చెప్పారు.

## 24వ డివిజన్‌లో తల్లిపాల వారోత్సవం

కార్పొరేషన్ ఆగస్టు 3 ప్రభాతవార్త

ఖమ్మం నగరంలో బుధవారం 24వ డివిజన్ ముస్తఫానగర్, శాంతినగర్ 1 అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి పాల్గొని మాట్లాడారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమాలు ఆగస్టు 1 నుండి ఆగస్టు 7వ తేదీ వరకు ఉంటాయని, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని కేవలం 6నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని తల్లిపాల ప్రాముఖ్యత వర్ణించలేనిదని అన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్‌లో డెలివరీ, నార్మల్ డెలివరీ అవ్వడం వలన ఉపయోగాల గురించి గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విజయకుమార్, ఆశావర్కర్ డి.నాగమణి, ఆయా వీణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కోటేరు వెంకటరెడ్డి 2వ వర్ధంతి నివాళి

రఘునాథపాలెం ఆగస్టు 3 ప్రభాతవార్త



రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో మాజీ మండల అధ్యక్షుడు కోటేరు వెంకటరెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరెడ్డి సేవలను మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ సర్పంచ్ విజయదీపక్, పాపటపల్లి మాజీ సర్పంచ్ దుంపట్టి నగేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దారావత్ సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మైనార్టీ మండల అధ్యక్షులు ఎస్.కె.ఇస్మాయిల్, చల్లగుళ్ల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు వై.వెంకటరెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, మండల నాయకులు జోనబోయిన పాపులు, శశిధర్‌రెడ్డి, గ్రామ పెద్దలు, తదితరులు వెంకటరెడ్డికి నివాళులర్పించారు.

## జాతీయ విద్యావిధానం 2020ని ఉపసంహరించుకోవాలి

### విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 3 ప్రభాతవార్త




అనేక లోపాలతో రూపొందించిన జాతీయ విద్యావిధానం -2020ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నాచౌక్ ఎదుట తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎస్.విజయ్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక శాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాలలో చొప్పించారని, విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అదనపు ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి ఎలాంటి సూచనలు లేవని, ఈ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తూ చారిత్రక నేపథ్యం కలిగిన దేశీయ విశ్వవిద్యాలయాలలో అధ్యాపక పోస్టులు నింపకుండా నిర్వీర్యం చేస్తున్నారని, 85 నుండి 90శాతం వరకు అన్‌లైన్ విద్య పేరుతో విద్య నుండి దూరం చేస్తున్నారని, వృత్తివిద్యల పేరుతో ఆరవ తరగతి నుండి కులవృత్తులను కోర్సులుగా ప్రవేశపెట్టి కుల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం 2020ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాపరిరక్షణ ఖమిటీ రాష్ట్ర నాయకులు వి.మనోహంʼరాజు, సి.బాబురావు, భాగస్వామ్య సంఘాల నాయకులు టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఆర్.రమాదేవి, కె.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఎం.నాగిరెడ్డి, జి.మల్లయ్య, పి.రాము, పిడిఎస్‌యు నాయకుల ఆజాద్, వెంకటేష్, లక్ష్మణ్, మస్తాన్, పివైఎల్ నాయకుల చందు, శ్రీకాంత్, నాగరాజు, పిఓడబ్ల్యు నాయకురాలు ఝాన్సీ, వివిధ మండలాల నాయకులు కె.నరసింహారావు, రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.




# మొండికుంటను మండలకేంద్రంగా ప్రకటించాలి

**-ముక్తకంఠంతో అఖిలపక్షం తీర్మానం**

*అశ్వాపురం,ఆగష్టు03,ప్రభాతవార్త.*

మండలంలోని ఆనందాపురం, సీతారామపురం, వెంకటాపురం, తుమ్మలచెరువు, రామచంద్రాపురం,నెల్లిపాకబంజర,మల్లెలమడుగు గ్రామపంచాయితీలకు అనుకూలంగా వుండే మొండికుంటను ప్రభుత్వం మండలకేంద్రంగా ప్రకటించాలని కోరుతూ బుధవారం మొండి కుంటలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఎనిమిది గ్రామపంచాయితీల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు ,అన్ని రాజకీయపార్టీల మండల అధ్యక్షులు ,కార్యదర్శులు పాల్గొని మాట్లాడారు. వెంకటాపురం, తుమ్మలచెరువు పంచాయితీల ప్రజలు ప్రస్తుతం మండలకేంద్రంగా వున్న అశ్వాపురం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలంటే ఒకరోజు పని చెడాల్సి వస్తోందని,పని అవుతుందన్న గ్యారంటీ లేదని పైన పేర్కొన్న పంచాయితీల ప్రజలకు ఆమోదయోగ్యంగా వుండే



మొండికుంటను మండలకేంద్రంగా ప్రకటించాలని అన్ని గ్రామపంచాయితీలలో గ్రామసభలు ఏర్పాటుచేసి తీర్మానాలు పంపాలని,పరిపాలనా సౌలభ్యంకొరకు ఇటీవల ఏర్పాటుచేసిన 13మండలాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ద్వారా మండలం ఏర్పాటు సాధ్యమేనని,ఆ దిశగా అఖిల పక్ష కమిటీని ఏర్పాటుచేశారు.మైదాన ప్రాంతమైన మొండికుంటను మండలకేంద్రంగా ప్రకటిస్తే ఏజెన్సీ గ్రామపంచాయితీలకు (తుమ్మలచెరువు, వెంకటాపురం,సీతారామపురం) నష్టంవాటిల్లే ప్రమాదముంటుందని తుమ్మలచెరువు, వెంకటాపురం సర్పంచులు హాజరు కాలేదని తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత అనుమానం వ్యక్తంచేయగా, మండలం జిల్లా ఏదైనా గిరిజనులకు వర్తించే సర్టిఫికెట్లు, మిగతా సదుపాయాలు యదావిధిగా కొనసాగుతాయని, ఇంకా అనుమానాలుంటే అడ్వకేట్ల చేత నివృత్తి చేస్తామని మర్రి మల్లారెడ్డి అన్నారు. మొండికుంటను మండలకేంద్రంగా సాధించుకు నేంతవరకు అంతా కలిసికట్టుగా, రాజకీయాల కతీతంగా సమిష్టిగా ఉద్యమించాలన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**- సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు03:*




తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమని, తల్లిపాలలో ఎన్నో శ్రేష్టమైన పోషకాలుంటాయని సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి అన్నారు. ఆమె బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సమితిసింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టినరోజు నుంచి 6నెలల వరకు తల్లిపాలు తాగించడంతో బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తొలుత ఐసీడీఎస్, అంగన్‌వాడీ సిబ్బంది తల్లులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ సరోజిని, సెక్రటరీ శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

*అశ్వాపురం,ఆగష్టు03,ప్రభాతవార్త.*



ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను బుధవారం మొండికుంట పంచాయితీలో బూర్గంపాడు ఐసీడీఎస్ సీడీపీఓ,ఏసీడీపీఓల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ మొండికుంటలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం మొండికుంట-1 అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన బాలింతల,గర్భిణీల సమావేశంలో సీడీపీఓ ప్రమీల మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రుపాలు పట్టించడం ద్వారా శిశువుకు రోగనిరోధకశక్తి పెరుగుతుందని,ఏడాదిపాటు శిశువుకు తల్లి పాలు శ్రేయస్కరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సీతారాములు,సలోమి,సూపర్‌వైజర్ జగదాంబ,అంగన్‌వాడీ టీచర్లు హంసవేణి,సుధ,లత,శైలజ,రెడ్డి అరుణ,పంచాయితీ కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల నిరవధిక సమ్మెకు రేషన్ డీలర్లు సంఘీభావం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



వీఆర్ఏల నిరవధిక సమ్మెకు మండలంలోని రేషన్ డీలర్లు సంఘం సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం కరకగూడెం మండల అధ్యక్షుడు చందా మదనయ్య మాట్లాడుతూ ప్రభుత్వ వెంటనే వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. వీఆర్ఏలకు పేస్కేల్,జీవోలు,పదోన్నతులు ప్రకటించాలని డిమండ్ చేశారు. 55 ఏళ్ల పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. చందా మధనయ్య, దివ్య, దశరథం పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల మండలం వీరాపురం గ్రామంలో గోదావరి వరదల వలన నష్టపోయిన బాధితులను బుధవారం భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వరద బాధిత 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.అదేవిధంగా చర్ల మండలం చర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ వరదల సమయంలో పునరావాస కేంద్రాలలో అత్యంత శ్రమించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేసినటువంటి కార్మికులను అభినందిస్తూ వారి కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్, జడ్పీటీసీ ఇర్ప శాంత, ఎంపీపీ కోదండ రామయ్య, ఎంపీటీసీలు మడకం పద్మజ, కుంజా నాగేశ్వరరావు, తాటి లక్ష్మి, ముత్యాల స్వాతి, ముత్యాల ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఆదిలక్ష్మి, సర్పంచ్‌లు, చర్ల మండల అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, ఇందర రమేష్, బచ్చిబాబు, పిలక రమణారెడ్డి, విజయ్‌నాయుడు, సుందరి సురేష్, అలవాలా బాలు, రాసమళ్ళ రాము, తాటి రామకృష్ణ, అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బానిసత్వంలో బాల్యం బలౌతుంది

**-వారి హక్కులను కాలరాస్తున్న మావోయిస్టులు**

**-సీ.ఐ బి.అశోక్**

*చర్ల, ప్రభాతవార్త :*



మావోయి స్టులు అమాయక ఆదివాసీ బాల బాలికలను బలవంతంగా మావోయిస్టు ఉద్యమంలో కి తీసుకెళ్తున్నారని, దీని వలన ఎంతోమంచి జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందని మావోలు బాలబాలికల హక్కులను కాలరాస్తున్నారని సీ.ఐ బి.అశోక్ అన్నారు. గత నెల 28 నుండి ఆగష్టు 3 వరకు మావోయిస్టులు సంస్కరణ వారోత్సవాలు జరిగాయి. వాటిని విజయవంతం చేయాలని బుధవారం బుధవారం తాలిపేరు సమీపంలో వాల్ పోస్టర్స్ వేస్తుండగా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పామేడు మండలం జారిపల్లి గ్రామానికి చెందిన తెల్లం భీమాగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఇతను గత మూడు సంవత్సరాలుగా మావోయిస్టులు మిలీషియా సభ్యుడుగా పనిచేస్తున్నట్లు విచారణలో వెళ్ళడైందని అన్నారు. మావోయిస్టు వారోత్సవాలలో పాల్గొనాలని హుకుం జారీ చేసి ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారని, సమావేశానికి రాని వారికి రూ.3వేల జరిమానా వేస్తున్నారని, ఇటువంటి చర్యలు హేయమైనవని అన్నారు. మావోయిస్టు ఉద్యమంలోకి యువతీ, యువకులు వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎస్సై వెంకటప్పయ్య, సిఆర్‌పీఎఫ్ అధికారి పాల్గొన్నారు.

# జనహిత వెల్ఫేర్ సంస్థ ద్వారా వరద బాధితులకు దుస్తులు పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు, సెన్సార్ బోర్డు మెంబర్, జనహితవెల్ఫేర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో ఇటీవల గోదావరి వరద ముంపుకు నిరాశ్రయులైన వరద బాధిత కుటుంబాలకు బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని సీతానగరం, బైరాగులపాడు గ్రామాలకు చెందిన వరద బాధిత కుటుంబాలకు చీరలు, దుప్పట్లు, టవల్స్, లుంగీలను బాధిత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వరదల వలన సర్వం కోల్పోయిన పేద ప్రజల కోసం ఉడతా భక్తిగా చేస్తున్న సహాయం సంతృప్తి నిచ్చాయని వారన్నారు. ముంపు ప్రాంత ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్లను నిర్మించి నష్టపరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్



చేశారు. బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రం రాజుబెహరా, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు వెంకటాపురం ఎంపీపీ చెరుకూరి సతీష్, జనహీత వెల్ఫేర్ సంస్థ సభ్యులు దీపా, వనిత, అపర్ణ, అభిలాష్‌లతో పాటు మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్కెర కోటేశ్వరి, బిజేపీ సీనియర్ నాయకులు రామకృష్ణరాజు, రామచంద్రయ్య, చర్ల మండల అధ్యక్షుడు నక్కా కన్నయ్య, ఉదయ్, పాల్గొన్నారు.

# హరిప్రియ ఫౌండేషన్ ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



***ఇల్లెందు, ప్రభాతవార్త :***
ఎందరో మహిళలు తమ కుటుంబ పోషణ కోసం, ఉపాధి కోసం ఎంతో శ్రమిస్తున్నారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. అందుకే మహిళలు స్వయశక్తితో అభివృద్ధిలోకి రావాలన్న ఉద్దేశ్యంతో హరిప్రియ ఫౌండేషన్‌తో మహిళలకు ఇల్లెందులోని ప్రజాభవన్‌లో ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చామని తెలిపారు. కుట్టు శిక్షణ పూర్తయిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ బుధవారం జరిగింది. ఆసక్తి ఉన్న రంగంలో రాణించేందుకు శిక్షణ ఇచ్చామని, అందులో భాగంగానే అందరూ కలిసి స్వశక్తితో ఎదిగి చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో తమ జీవనోపాధిని పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. శిక్షణ కాలంలో మహిళలు కుట్టిన దుస్తులను ఎమ్మెల్యే పరిశీలించారు. అభ్యర్థులను తాము ఎంచుకున్న రంగంలో తమ జీవితాశయాన్ని చేరుకునే విధంగా పోటీ పరీక్షలను కూడా నిర్వహించి తమ సహాయ సహకారాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇల్లెందులో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియహరిసింగ్ నెలకొల్పిన హరిప్రియ ఫౌండేషన్ నందు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.నాగేంద్ర అధ్యక్షతన ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు, 12వ వార్డు కౌన్సిలర్ సిలివేరి అనిత, కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు, కడకంచి పద్మ, గిన్నారపు రజిత, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, దాస్యం ప్రమోద్, డీఈఎంవో సీజీఎస్ జి.నాగమణి, మనోహర్ తివారి, యలమద్ది రవి, గిన్నారపు రవి, కడకంచి వీరస్వామి, గిన్నారపు రాజేశ్, దేరంగుల పోశం, గిన్నారపు మహేందర్, పాలడుగు రాజశేఖర్, ఫూజి, నీలం రాజశేఖర్, పొందూరి లక్ష్మినారాయణలు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధిలో కార్మికుల శ్రమ ఎనలేనిది : ఎమ్మెల్యే



***ఇల్లెందు, ప్రభాతవార్త :***
ఇల్లెందు పట్టణ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ ఎనలేనిదని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కాంట్రాక్ట్ పద్ధతిలో వివిధ విభాగాల్లో పారిశుద్ధ్య, నీటి సరఫరా, ఎలక్ట్రీషియన్, బిల్ కలెక్టర్, కార్యాలయంలో పనిచేస్తున్న 97 మందికి పెంచిన పీఆర్‌సీ వేతనాలను చెక్కుల రూపంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. మున్సిపల్ కమీషనర్ అంకుష్‌షావలి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ మూడు సంవత్సరాల వ్యవధిలో రెండు సార్లు కార్మికుల జీతాలు పెంచిన ఘనత పాలకవర్గానికే దక్కుతుందన్నారు. మున్సిపల్ కార్మికులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కష్టపడతామని అన్నారు. వారి కష్టంతోనే మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చిందన్నారు. ముందుందు అందరం కలిసి కట్టుగా పనిచేసి దేశస్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు. 2011 నాటి నుంచి కార్మికుల వేతనాల నుంచి మినహాయించిన ఈఎస్ఐ డబ్బులు కూడా ఈ ఏడాదే అందజేశామన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రాధాకృష్ణ, జేఏవో శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు వార రవి, సయ్యద్ ఆజాం, యలమందల వీణ, తోట లలితశారద, కడకంచి పద్మ, చీమల సుజాత, అంకెపాక నవీన్‌కుమార్, వాంకుడోత్ తార, ఐఎఫ్‌టీయూ యూనియన్ సభ్యులు యాకూబ్‌షావలి, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 5న అధిక ధరల పెంపుపై కాంగ్రెస్ నిరసన



***ఇల్లెందు, ప్రభాతవార్త :***
నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, విద్యుత్తు, ఆర్టీసీ ఛార్జీలు, గ్యాస్ పెంపుకు నిరసనగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 5న ఇల్లెందులో నిరసన ధర్నా చేపట్టనున్నట్లు కాంగ్రెస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం డీజీల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచుతుంటే, రాష్ట్రం విద్యుత్తు, ఆర్టీసీ ఛార్జీల మోతను పోటీ పడి పెంచి సామాన్యులపై మోయలేని భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. పెంచిన ధరలను తగ్గించాలని, లేని పక్షంలో అనేక ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈనెల ఐదున అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఐఎన్‌టీయూసీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో బయ్యారం మండల అధ్యక్షుడు ముసలయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామచంద్రనాయక్, గార్ల వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణగౌడ్, గార్ల మాజీ ఎంపీటీసీ వెంకట్‌లాల్, ఇల్లెందు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, పట్టణ మైనార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం, బయ్యారం నాయకులు మోహన్, ఐఎన్‌టీయూసీ నాయకులు వెంకట్‌నారాయణ, వర్మ, లక్ష్మినారాయణ, గడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లారీ యజమానుల సమస్యలు పరిష్కరించండి



***ఇల్లెందు, ప్రభాతవార్త :***
లారీ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులైన ప్రధాన సమస్యలు రెండు రాష్ట్రాల సింగిల్ పర్మిట్, గ్రీన్ ట్యాక్సీలు, పెరిగిన క్వార్టర్లీ ట్యాక్సీలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని ఇల్లెందు, కోయగూడెం లారీ అసోసియేషన్ అధ్యక్షుడు యలమద్ది రవి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు ఇల్లెందు తహసిల్దార్ కృష్ణవేణికి కూడా వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఖాధర్, ఖాజా, నల్ల శ్రీను, రహీం, వెంకన్న, దద్దు, సతీష్, గోపాల్, కరీం, అనిల్, యాకూబ్‌షావలి తదితరులు పాల్గొన్నారు.

## సున్నం రాజయ్య ఆశయసాధనకు కృషి చేద్దాం



***ఇల్లెందు, ప్రభాతవార్త :***
భద్రాచలం నియోజకవర్గంలో మూడు మార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించే విప్లవ యోధుడు సున్నం రాజయ్య అని ఏజెన్సీలో మార్క్సిజాన్ని విస్తృత పరచడంలో రాజయ్య అభినంద నీయమని అబ్దుల్ నబి అన్నారు. రాజయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని దేవులపల్లి యాకయ్యలు పిలుపునిచ్చారు. సీపీఎం కార్యాలయంలో సున్నం రాజయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, వజ్జా సురేష్, మన్నెం మోహన్‌రావు, అభిమన్యు, శ్రీను పాల్గొన్నారు.




## రాజగోపాలరెడ్డి దిష్టిబొమ్మ దహనం

***టేకులపల్లి,ఆగస్టు3 ప్రభాతవార్త:***
గత కొన్ని దశబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి మునుగోడులో ఎమ్మెల్యేగా గెలుపొందిన కోమిటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి బిజేపిలో చేరుటకు ప్రయత్నిస్తున్న విషయాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్‌నాయకులు కోమిటి రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం ఇక్కడ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటు కోట్లాదిరూపాయలు సంపాదించుకోని బిజేపి పార్టీకి అమ్ముడు పోతున్న రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు తనకు గుణపాఠం చేబుతారన్నారు. కార్యక్రమంలో లక్కినేని సురేందర్‌రావు, దళ్‌సింగ్‌నాయక్, ఏ ల వా రి కోటేశ్వరావు,నరసింహరావు, బానోత్ సాములు నాయక్, రాంచందర్ నాయక్, ఈసం శ్రీనివాస్, ఎంపీటీసీ ఊకే రామకృష్ణ, మాజి సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్, డాక్టర్ అర్జున్‌రావు, ఈసం చంటి, ఆకారపు స్వప్న, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు తీర్చండి



***టేకులపల్లి,ఆగస్టు3 ప్రభాతవార్త:***
మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తీర్చాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శన ధర్నా నిర్వహించారు. ఆనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యాశాఖ అధికారికి అందజేశారు. పలువురు విద్యార్థి సంఘానాయకులు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్ పోస్టు భర్తి చేయాలని మధ్యాహ్న భోజనం సన్నబియ్యంతో పెట్టాలని తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు బి.కుమార్, దివ్య, భవాని, రాజేష్, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిలు ప్రభుత్వ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోండి

***టేకులపల్లి,ఆగస్టు3 ప్రభాతవార్త:***
మండల పరిధిలోని గర్భిణిలు ప్రభుత్వ వైద్యాశాలల్లోనే చికిత్స చేయించుకోవాలని జిల్లా మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి సుజాత అన్నారు. బుధవారం సులానగర్ ప్రాథమిక వైద్యాశాల్లో బిడ్డకు జన్మనిచ్చిన తల్లులతో మాట్లాడారు. వైద్యాశాలల్లోనే కాన్పు సురక్షితంగా ఉంటుందని తెలిపారు. వైద్యసిబ్బంది ప్రజలు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విరుగు నరేష్, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ సీతమ్మ, పిహెచ్ఎన్ సత్యవతి, స్టాఫ్ నర్స్ వేదమణి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ హక్కుల చట్టాన్ని సవరించడాన్ని వ్యతిరేకించండి : ఎంపిపి

***గుండాల, ఆగస్టు 3 ప్రభాతవార్త :***
గతంలో కేంద్ర ప్రభుత్వం 2006లో అటవీహక్కుల చట్టాన్ని తీసుకొచ్చిందని ఆ చట్టాన్ని సవరించడానికి నరేంద్రమోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడుతుందని అటవీహక్కుల చట్టాన్ని సవిరించడాన్ని ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాలని ఎంపిపి ముక్తి సత్యం అన్నారు. న్యూడెమొక్రసీ పార్టీ అనుబంధ ఎఐకెఎంఎస్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద బుధవారం నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతూ అటవీహక్కుల చట్టాన్ని సవరించి ఆదివాసీలకు అడవిమీద హక్కులేకుండా చేపట్టే చర్యలు మానుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అన్నివిధాలా ఏజెన్సీలో పూర్తిగా వెనుకబాటుకు గురౌతున్న ఆదివాసీలు సాగుచేసుకుంటున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వకుండా బడా కార్పోరేట్ సంస్థలకు గంపగుత్తగా అప్పగించే కుట్రలు మానుకోవాలని హెచ్చరించారు. దీనికి వ్యతిరేకంగా ఎఐకెఎంఎయస్ కేంద్ర కమిటి పిలుపుతో దేశ వ్యాప్తంగా 14 రాష్ట్రాల ప్రతినిధులు హాజరై పెద్దఎత్తున ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం బిల్లు సవరించడాన్ని విరమించుకొని పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. లేని యెడల దశలవారీగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.




# ఆశ్రమపాఠశాలలో భోజనాన్ని పరిశీలించిన జడ్‌పిటిసి



*దమ్మపేట రూరల్,ఆగష్టు3 ప్రభాతవార్త*

మండలపరిదిలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో బుదవారం జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కొర్సా సాగర్ లు మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఆశ్రమ గిరిజన పాఠశాలల్లో సీజనల్ వ్యాధులు, ఫుడ్ పాయిజన్ ,ఇతరత్రా కారణాలతో వివిద వసతి గృహాల విద్యార్థులు ఇతర ప్రాంతాల్లో అనారోగ్యానికి గురైన వార్తలు ఇటీవల అనేక మార్లు విన్న సందర్భంలో ఆశ్రమాలను తరచుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షణ చేయాలని జడ్‌పిటిసి కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యార్థులకోసం కోట్ల రూపాయలు వెచ్చించి, నాణ్యతగల భోజనాన్ని, మంచి వసతి సౌకర్యాలను కల్పించాలనే ధ్యేయంతో ఉన్న సంగతి అందరికి తెలిసిందే కధా అన్నారు. స్థానికంగా ఏఏ ప్రాంతాలలో ఉన్న ఆ ప్రాంత వసతి గృహాలను, అంగన్‌వాడీ కేంద్రాలను, ఆరోగ్య కేంద్రాలను, ప్రభుత్వ కార్యాలయాల పనితీరును, సమస్యలను గుర్తించాలని కోరారు. దాని వలన ప్రజల, ప్రభుత్వాల, అధికారుల మధ్య సమన్వయంతో పాటుగా ఏదేని సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, స్థానికంగా ఉన్న చిన్నపాటి సమస్యలను పరిష్కరించుకో వచ్చునన్నారు. ముఖ్యంగా మన మండలంలో విద్యార్థులకు ఎటువంటి రిమార్కులు, అనారోగ్య పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ ఆశ్రమాల్లో భోజన వసతులు, ఇతరత్రా కార్యక్రమాలు ఉండాలని ఆకాంక్షించారు. భోజనం విద్యార్థులకు సంతృప్తి కరంగా ఉండాలని వర్కర్లకు సూచించారు. పరిశీలన చేసిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మ, రెవిన్యూ సిబ్బంది మరియు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# తల్లిపాలు దివ్య ఔషధం లాంటివి:సిడిపిఓ

*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:*

తల్లిపాలు దివ్య ఔషదం లాంటివని, పుట్టిన బిడ్డకు ముర్రిపాలు ఇవ్వడం ఎంతో ముఖ్యమని అశ్వారావుపేట ఐసిడిఎస్ సిడిపిఓ రోజారాణి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్స వాలలో భాగంగా బుధవారం స్థానిక చిన్నంశెట్టిబజార్, తూర్పుబజార్, దూదేకుల బజార్‌లలో గల





అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్‌ల పరిధిలోని గర్భిణీలకు సామూహిక సీమంతాలను, చిన్నారులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రోజారాణి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను తెలిపేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ ఏడాది ఆగస్టునెల మొదటివారం రోజులు తల్లిపాల వారోత్స వాలను నిర్వహిస్తున్నారని అన్నారు. బిడ్డ పుట్టిన కానుండి ఆరు నెలల వరకూ తల్లిపాలు ఇవ్వాలని, తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని పేర్కొన్నారు. చిరుదాన్యాలతో, కూరగాయలతో పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ ఆకర్షణీయమైన, ఆలోచింపచేసే ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేముల



భారతి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, వార్డు సభ్యులు యుఎస్ ప్రకాషన, ఎండి రెహానాభేగం, అంగన్‌వాడీ టీచర్‌లు నాగమణి, శిరీష, జ్యోతి, ఉష, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 5న పామాయిల్ రైతుల ప్రత్యేక సమావేశం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

ఈనెల 5వ తేదీన పామాయిల్ రైతు సంఘ సభ్యుల ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని రైతు సంఘ నాయకులు శీమకుర్తి వెంకటేశ్వరావు బుధవారం ఓ ప్రటనలో తెలిపారు. మన పామాయిల్ రైతు వెల్ఫేర్ సంఘం ఎన్నికలు జరుపుకుందామని ఎప్పటినుంచో అనుకుంటున్నా వివిధ కారణాల చేత కుదరలేదని కావున 5వ తేదీ శుక్రవారం నారంవారిగూడెం ఆయిల్‌ఫెడ్ కార్యాలయం నందు సమావేశం కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్‌లో ఏర్పాటుచేసుకునే సంఘం, విధి విధానాల గురించి కూలంకుషంగా చర్చించడం జరుగుతుందని కావున పామాయిల్ రైతులు మద్యాహ్నం 2గంటలకు జరుగు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*దుగ్గొండి, ఆగస్టు 3, ప్రభాతవార్త*

వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వీఆర్‌ఏల సంఘం మండలశాఖ అధ్యక్షుడు సారయ్య అన్నారు. బుధవారం నిరవదిక సమ్మె బుదవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. వీఆర్‌ఏలు చీపురు పట్టుకొని ఊడి చ నిరసన తెలిపారు. అర్హులైన వారికి పదోన్నతలు కల్పించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. చాలి చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపెల్లి రవీందర్, పాష, కొమురయ్య, సారంగం, పైడి, మురళి, సదయ్య, సుద్దపెల్లి రాజు, సుధాకర్, శ్రీనివాస్‌లు ఉన్నారు

## పరిసరాల పరిశుభ్రతను పాటించి సహకరించాలి

*గార్ల, ఆగష్టు3 ప్రభాతవార్త:*

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని పంచాయితీకి సహకరించాలని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ సూచించారు. దోమల నివారణ కోసం పంచాయితీ సిబ్బందితో గ్రామంలో దోమలమందుతో ఫాగింగ్ నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఇంటి పరిసరాలలో నీరు నిలువ కాకుండా చూసుకోవాలని, మురుగు కాలువలలో ఆయిల్‌బాల్స్ వేయాలని,

## ఘనంగా కేయూ వీసీ కుమారుడి పెండ్లివేడుకలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 3, ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ కుమారుడు చేతన రోహిత్-శ్రేయ పెండ్లి వేడుకలు బుధవారం హన్మకొండలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, రాష్ట్ర ప్లానింగ్‌కమిషన్ వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే ఆరూరి రమేష్, తెలంగాణ ఉన్నత విద్యామండలి చైరమన్ ఆచార్య లింబాద్రి, ఉస్మానియా యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య రవీందర్, వేణుగోపాల్‌రెడ్డి, శాతవాహన యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీ, హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్,రిజిస్ట్రార్ ఆచార్య బైరి వెంకట్రామిరెడ్డి, కంట్రోలర్ మల్లారెడ్డి, వరంగల్ నగర మాజీ మేయర్ గుండప్రకాష్‌తోపాటు పలువులు ప్రముఖులు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల భారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

*గార్ల, ఆగష్టు3 ప్రభాతవార్త:*

సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని చిన్నకిష్టాపురం సర్పంచ్ గంగావత్ రుక్మిణి అన్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ విరాజిత ఆద్వర్యంలో బుధవారం చిన్నకిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరాన్ని సర్పంచ్ ప్రారంభించి పర్యవేక్షించారు. 63మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి సంబందిత మందులు పంపిణి చేసినట్లు, జ్వరంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించామని వైద్యసిబ్బంది తెలిపారు. వర్షాకాలంలో వాతావరణ మార్పుల రిత్య కాచిచల్లార్చిన నీటిని తీసుకోవాలని, దోమ తెరలను వాడి దోమల భారినుండి రక్షించుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో మురుగు నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమే సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, పంచాయితీ కార్యదరి ్శ సరిత, ఏఎన్‌ఎం లక్ష్మి, తదితరులున్నారు.

## గణిత సామర్థ్యాల సాధనపై శిక్షణ



*దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

భాషా గణిత సామర్ధ్యాల సాధనపై మండల పరిధిలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కీసరి లక్ష్మి ప్రారంభించారు. ఈ శిక్షణలో వార్షిక, మాస, వార, పిరియడ్‌ల వారీ ప్లాన్స్ మరియు కనీస అభ్యసనాలు తొలిమెట్టు ద్వారా అందించబడతాయని ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో మెరుగైన అభ్యసనం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 16 నుండి ప్రతీ పాఠశాలలో దేశవ్యాప్తంగా తొలిమెట్టు కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా జగపతి, ఆర్‌పిలుగా టి రాము, కృష్ణార్జునరావు, మైమాకర్‌లు వ్యవహరించగా మండలంలో 50 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

## పేటలో సున్నం రాజయ్య ద్వితీయ వర్ధంతి




*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో బుధవారం మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ సున్నం రాజయ్య ద్వితియ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజయ్య చిత్రానికి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా సాధారణ పౌర జీవనం గడిపి ఆదర్శంగా జీవించారని అన్నారు. బాల్యంలోనే కమ్యునిష్టు సిద్ధాంతాలకు ప్రభావితం అయిన రాజయ్య ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి పార్టీ నేతృత్వంలో ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. రాజయ్య వ్యక్తిత్వం భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో బి చిరంజీవి, కుంజా మురళి, తగరం జగన్నాధం, కలపాల భద్రం పాల్గొన్నారు.

## రోడ్లు ఊడుస్తూ విఆర్‌ఎల నిరసన

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:*



స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎలు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం రోడ్లు ఊడుస్తూ తమ నిరసనను తెలియజేశారు. సమస్యల సాధనకై గత 10రోజులుగా మేము నిరవధిక సమ్మె చేస్తున్నామని ఇందులో భాగంగా ఈ రోజు రోడ్లను శుభ్రం చేసి తాము నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా మాకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వెంటనే పే స్కేల్ జీవో అమలు చేయాలని, ప్రమోషన్‌లు కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే తమ నిరసనను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విఆర్‌ఎలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ప్రణాళికతో బోధించాలి

**-పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తి**

**కారేపల్లి, ఆగష్టు 3, ప్రభాతవార్త**

గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు విద్యార్దులకు సులభమైన రీతిలో అవగాహన కల్పించే క్రమంలో ప్రణాళికాబద్దంగా బోదించాలని ఐటిడిఎ పివో గౌతమ్ పోట్రు అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల, గాంధీనగర్ గురుకుల పాఠశాలలను బుధవారం సందర్శించి విద్యార్దులతో మాట్లాడారు ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో తరగతి గదులలో విద్యార్దులతో మాటా ్లడి బోధనా పద్దతులను గురించి అడిగి తెలుసుకున్నారు ఐటిడిఎ ఆద్వర్యంలో పంపిణీ చేసిన సాధనా పుస్తకాలు, ఉపయోగాలు వాటి



ఉపయోగిస్తున్న విదానాన్ని విద్యార్దులకు తెలిపారు పాఠశాలలో ఆహ్లాదక రమైన వాతావరణాన్ని కల్పించే క్రమంలో ఏర్పాటు పార్కు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. గాంధీపురం గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన వర్క్‌షాపులో పివో మాట్లాడారు రికార్డుల నిర్వహణపై కచ్చితత్వం ఉండాలన్నారు.



విద్యార్దుల ఆరోగ్యాన్ని ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ పరిసరాల పరిశుభ్రతపై అశ్రద్ద చేయవద్దన్నారు విద్యార్దులు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టిసారించాలన్నారు ఈ కార్యక్రమంలో పివోతో పాటు ఈఈ తానాజి, ఆరోసివో డేవిడ్ రాజు, డిడి పూజాల కృష్ణ నాయక్, వైరా ఎటిడిఓ నర్సింగ్ తిరుమలరావు, ఎసిఎంఓఎల్ రాములు, ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం నామా

# పైలెట్ ప్రాజెక్ట్‌గా వైరా మత్స్య విత్తన ఉత్పత్తి కేంద్రం ఎంపిక

**వైరా,ఆగస్ట్03,ప్రభాతవార్త:**

మత్స్య విత్తన ఉత్పత్తి కేంద్రం వైరాను మన రాష్ట్ర చేప అయిన కొర్రమేనును ఉత్పత్తి చేయుటకు పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారు. ఇందుకు గాను జాతీయ మంచినీటి చేపల ఉత్పత్తి కేంద్రం భువనేశ్వర్(సిఫా), వారి కొలాబరేషన్‌తో కమీషనర్ మత్స్యశాఖ తెలంగాణ రాష్ట్రం వారు కొర్రమేను చేప పిల్లలు ఉత్పత్తి చేయుటకు సంకల్పించారు. ఇందుకు గాను గడిచిన నెల అనగా జులై4వ తారీఖు నుండి 9వ తారీఖు వరకు కొర్రమేను జాతికి చెందిన తల్లి చేపలకు



ఇండ్యు బ్రీడింగ్ ప్రక్రియ ద్వారా బ్రీడింగ్ చేపట్టి దాదాపు 1.50లక్షల గుడ్డును ఉత్పత్తి చేయడం జరిగింది. ఇట్టి గుడ్డు నుండి ఆధునాతన పద్దతిలో యాజమాన్యం ప్రక్రియ చేపట్టి దాదాపుగా 25వేల నుంచి 30 వేల వరకు ఫింగర్లింగ్స్ సైజు కలిగిన కొర్రమేను చేప పిల్లలను పెంపకం చేయడం జరిగింది. ఇందుకు గాను డాక్టర్ రాజేష్‌కుమార్, సీనియర్ సైంటిస్ట్ సిఫా భువనేశ్వర్ వారి గైడెన్స్ యందు బి.బుజ్జిబాబు మత్స్య అభివృద్ధి అధికారి వైరా మత్స్య విత్తన ఉత్పతినత కేంద్రం వైరా వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళి, లఘుపతి, కృష్ణ, గ్రీష్మ, అక్బర్, లక్ష్మణ్, రాము, అను తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు ఔషధం

**వైరారూరల్,ఆగస్ట్03,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో తొలి విజ్ఞాన కేంద్రాలైన అంగన్‌వాడీ సెంటర్‌ల టీచర్ల తల్లిపాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహింస్తున్నారు. వైరా మండలం రెబ్బవరం గ్రామ అంగన్‌వాడీ టీచర్ కె.రోహిణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతికుమారి హాజరై మాట్లాడుతఊ తల్లిపాలు పిల్లలకు ఔషధం అమృతం లాంటిదని, పుట్టిన పిల్లలకు తల్లిపాలు తప్ప ఏ ఇతర పానీయాలు ఇవ్వకూడదని, తల్లిపాలు పిల్లలు ఎదుగుదలకు ఎంతో మేలని తెలిపారు. అనంతరం సర్పంచ్ సాదం రామారావు చేతుల మీదుగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా మండల పరిధిలోని అష్ణగుర్తి గ్రామ



అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇటుకల మురళి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వేణుగోపాల్, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

......................

# తాటిపూడి ఎస్సీ కాలనీలో కొండచిలువ కలకలం



**వైరారూరల్,ఆగస్ట్03,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తాటిపూడి గ్రామ ఎస్సీ కాలనీలో ఇటీవల కొత్తగా నిర్మించిన యేసుక్రీస్తు మందిర పరిసర ప్రాంతంలో బుధవారం కొండచిలువ కలకలం రేపింది. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి బుధవారం ఉదయం కాలనీ ప్రజలు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళుటకు బయల్దేరుతుండగా ఒక్కసారిగా సుమారు 5-6 అడుగుల పొడవు గల కొండచిలువ ప్రత్యక్షమైంది. దానిని చూసిన కాలనీవాసులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక దేవుని మందిర సేవకుడు ఇండ్ల విశ్వనాథం భయాందోళన చెందుతున్న చిన్న పిల్లలను, ప్రజలను చూసి చలించిపోయి కర్ర తీసుకొని కొండచిలువను చంపారు. కొండచిలువ చనిపోయిందన్న విషయం తెలుసుకున్న స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకా కొండచిలువ పిల్లలు ఆ ప్రాంతంలో తిరుగుతున్నట్లు చూసిన ప్రజలు చెబుతున్నారు. ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

# పూసలపాడు సొసైటీ చైర్మన్‌కి పితృవియోగం

**వైరా,ఆగస్ట్03,ప్రభాతవార్త:**

వైరా మండలం పూసలపాడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పూసలపాడు సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాస్‌రావు తండ్రి గాలి చలపతిరావు(88) మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ బుధవారం పూసలపాడఉ వెళ్లి గాలి చలపతిరావు భౌతికఖాయం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాలి శ్రీనివాస్‌రావుని పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో శెట్టిపల్లి శ్రీనివాసరావు, అయినాల కనకరత్నం, వాకదాని భద్రం, చప్పిడి వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, కూరాకుల సత్యం, పుచ్చకాయల బాబు, సూర్యదేవర గాంధి,



రామలింగం, ముల దుర్గాప్రసాద్, నల్లమోతుల లక్ష్మీనారాయణ, వీరబాబు యాదవ్, వల్లెపు రాము, కారుకొండ బోస్ తదితరులు ఉన్నారు.

## శిథిల భవనం కూల్చివేత

**వైరా,_:** వైరా మున్సిపాలిటీ కమీషనర్ వెంకటపతిరాజు ఆదేశాల మేరకు 13వ వార్డులో శిధిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చివేశారు. ఏఈ అనిత భవనాన్ని పరిశీలించి భవనం నివాస యోగ్యంగా లేదని, కూలితే ప్రాణనష్టం జరుగుతుందని ధృవీకరించడంతో టిపివో ఇటికాల భాస్కర్, మున్సిపాల్ సిబ్బంది సహకారంతో జేసిబితో భవనాన్ని కూల్చివేశారు.




# వినూత్న రీతిలో వీఆర్ఎల నిరసన



**కారేపల్లి, ఆగష్టు 3, ప్రభాతవార్త**

వీఆర్ఎల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమె ్మ శిబిరం వద్ద బుధవారం వీఆర్ఎలు వినూత్న రీతిలో వీధులను శుభ్రపరిచి తమ నిరసనను తెలిపారు. తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని గత 10 రోజులుగా వీఆర్ఎలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని వీఆర్ఎలు వాపోతున్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలుచేయాలని కోరుతున్నామని ఈ విషయంలో ప్రబుత్వం చేస్తున్న జాప్యం పట్ల నిరసనను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎల సంఘ జిల్లా సహాయ కార్యదర్శి బొందల బాల రాజు, ి మండల అధ్యక్ష కార్యదర్శులు కొండబోయిన జ్యోతిబసు, చెవుల శ్రీను, వెంకటేష్, వెంకన్న, విజయ్, వెంకటి, కళావతి, అంజయ్య, ప్రతాప్, సత్యనారాయణ, లీలావతి, బిక్షం, ముత్తయ్యా, చిన్నా, సురేష్,సుజాత, గిరి,ప్రబాకర్, కోటయ్య పాల్గొన్నారు

# ప్రమాదాలు జరిగితేనే పట్టించుకుంటారా ?



**కారేపల్లి, ఆగష్టు 3, ప్రభాతవార్త**

రహదారి ప్రమాదాలు జరిగినపుడే ఆర్ అండ్ బి శాఖ స్పందిస్తుందా అనే సందేహం ప్రజలలో వ్యక్తం అవుతోంది. వరుస ప్రమాదాలు జరుగుతున్నా ఆర్ అండ్ బి శాఖ మాత్రం తమ నిర్లక్ష్య దోరణిని మాత్రం విడవడంలేదు. ఇల్లందు-ఖమ్మం ప్రధానరహదారి మార్గంలో గిద్దెవారి గూడెం బస్టాండ్ సమీపంలో కల్వర్లు ద్వారా ప్రమాదం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత కొన్నినెలలుగా ఆ కల్వర్టు అలా ఉన్నా ఆర్ అండ్ బి శాఖకు మాత్రం కనబడకపోవడం విస్మయం కల్గిస్తుంది. ఇటీవల కాలంలో ఈ రహదారి మార్గంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడం షరా మామూలే అయింది. రెండు రోజుల క్రితం గాంధీపురం రైల్వే గేటు సమీపంలో ఇల్లందు-ఖమ్మం వెళ్లే మార్గంలో రైల్వే శాఖ నిర్లక్ష ్యం, తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో జరిగిన రెండు ప్రమాదాలలో ఒకరు మృతి చెందగా మరొకరు వైద్యచికిత్స పొందుతున్నారు ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో రహదారి మార్గం కొంత దెబ ్బతింది. ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి శాఖ ముందస్తు చర్యలు తీసుకోకపోతే కల్వర్టు వద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు నెలకొన్నాయి.

# అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**కారేపల్లి, ఆగష్టు 3, ప్రభాతవార్త**



మాదారం క్లస్టర్ సూపర్వైజర్ సిహెచ్ రాద ఆద్వర్యంలో కొత్తతండా గుంపెళ్ల గూడెంలలో తల్లిపాల వారోత్స వాలు జరిగాయి. ర్యాలీలు నిర్వహించి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డలు సురక్షితంగా ఉండాలంటే తల్లిపాలు ఎంతో మేలు చేస్తాయన్నారు పిల్లలకు పౌష్టికాహారం సమకూర్చటంలో తల్లిపాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు చిన్నారులకు భవిష్యత్‌లో ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ మంగమ్మ, ఎంపిటిసి దారావత్ అచ్చమ్మ, అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు

# విఆర్ఎలకు మండల టిడిపి అధ్యక్షులు కూచిపూడి మద్దతు

*తల్లాడ, ఆగష్టు 3, ప్రభాతవార్త*

గత కొన్ని రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని విఆర్ఏలు తల్లాడ తాహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు ఈ నేపథ్యంలో బుధవార వారి ధర్నాకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ మండల అద్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు తమ సంఘీభావాన్ని ప్రకటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విఆర ఏలు ప్రభుత్వంలో అనేక రెవిన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నారని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ చేసారు



విఆర్ఏలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వారికి అండగా ఉంటుందన్నారు ఈ కార ్యక్రమంలో తెదేపా నాయకులు రావూరి రా ంప్రసాద్, వడ్డెళ్ల నాగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, మొక్కా కృష్ణార్జున్, శీలం నరసింహారెడ్డి, ఎండి బాబు, నారపోగు ప్రసాద్, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

10వ రోజుకు చేరిన సమ్మెలో ఖమ ్మం జిల్లా విఆర్ఏల జెఏసి చైర్మన్ షేక్ అజీజ్, ఉపాధ్యక్షులు ఎం జానీ, విఆర్ఎల శిబిరాన్ని సందర్శించి సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జానీషరీఫ్, కోట శ్రీనివాసరావు, ఎస్కె రహీమ్, గంధం నరసింహారావు, ఎస్కె మొహీద్దీన్, నల్లగొండ శ్రీను, హుస్సేన్, మస్తాన్, తలారి శ్రీను, రమాదేవి, చంద్రకళ పాల్గొన్నారు

## కర్నాటికి పలువురి నివాళులు

*తల్లాడ, ఆగష్టు 3, ప్రభాతవార్త*

ఇటీవల మృతి చెందిన కర్నాటి బాలమోహన రెడ్డి చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. నారాయణపురంలో జరిగిన కార ్యక్రమంలో చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం లక్ష్మారెడ్డిని పరామర్శించారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా అబ్బులు



*సత్తుపల్లి, ఆగష్టు 3, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణానికి చెందిన బీర అబ్బులు కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు గానీ ఆ పార్టీ అధిష్టానం గుర్తించి పార్టీ అనుబంధ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షునిగా నియమిస్తూ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొందయ్య , టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించబడిన బీర అబ్బులుకు నియామక పత్రం అందజేశారు. తనకు జిల్లా స్థాయిలో బాధ్యత అప్పగించినందుకు భవిష్యత్‌లో మారుమూల గ్రామాలలో సైతం పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అబ్బులు అన్నారు. అవకాశం కల్పించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య, డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, సత్తుపల్లి మండల, పట్టణ అధ్యక్షులు శివ వేణు, కొరపాటి సాల్మన్ రాజు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోళ్ల అప్పారావు, పార్టీ ప్రముఖులు కాలం కృష్ణ, ఆలవాత్ వెంకటేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్‌లకు అబ్బులు ధన్యవాదాలు తెలియజేశారు.

## పల్లె ప్రకృతి వనాలను పరిశీలించిన ఎంపీడీవో, ఎంపీవో

*కామేపల్లి, ఆగష్టు 3 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం కొమ్మినేపల్లి, ముచ్చర్ల పంచాయితీలలో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల స్దలాలను ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవీఎస్, ఏపీవో ఎ. శ్రీరాణిలు బుధవారం సందర్శించి మొక్కలు నాటారు. ప్రతి పంచాయితీలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. పల్లె ప్రకృతి వనాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడంతో పాటు ఆరోగ్య రక్షకు ఎంతగానో దోహదపడతాయన్నారు. మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. హరితహారం లక్ష్యాలను అధిగమించేందుకు తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మూడు దుర్గాజ్యోతి, జాటోత్ జాయ్ లూసీ, పంచాయితీ కార్యదర్శులు భూక్యా వెంకటేష్, బి. రవికుమార్, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పెళ్లిపత్రికలు పంపిణీ



*కల్లూరు, ఆగష్టు 03, ప్రభాతవార్త*

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ పత్రికతో పాటు గోడ గడియారాలను బుధవారం కల్లూరు పట్టణంలో పొంగులేటి శ్రీనన్న అభిమానుల కోలాహలంతో అంగరంగ వైభవంగా తెరాస జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబులు ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. పెళ్ళి పత్రికతో పాటు, గోడ గడియారాన్ని బహుకరించి ఆహ్వానిస్తున్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, అభిమానులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు "తొలిమెట్టు" శిక్షణ



*కల్లూరు, ఆగష్టు 03, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల రెండవ స్పెల్ ఉపాధ్యాయులకు తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) (మౌలిక భాషా గణిత సామార్ధ్యాల సాధన) 3 రోజుల శిక్షణ బుధవారం ప్రారంభమైంది. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్ధులకు మౌలిక భాషా గణిత సామర్ధ్యాలు సాధించడం లక్ష్యంగా ప్రాథమిక స్థాయిలో 1 నుండి 5వ తరగతులలో బోధించే ఉపాధ్యాయులకు ఏర్పాటు చేయించినట్లు కోర్స్ డైరెక్టర్ జి. మాధవరావు తెలిపారు. కల్లూరు మండలంలోని 1 నుంచి 5 తరగతులలో బోధించే 123 మంది ఉపాధ్యాయులకు 3 స్పెల్‌లలో తొలిమెట్టు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మొదటి స్పెల్ ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తైనట్లు సెకండ్ స్పెల్ ఈరోజు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ శిక్షణలో ఆర్‌ఇలుగా తెలుగుకు బి. రాంబాబు, గణితంకు మాణిక్‌రావు, ఇంగ్లీష్‌కు శోభన్, ఇవిఎస్‌కు సుధాకర్ దంతాల రీసోర్స్ పర్సన్లుగా ఉన్నారని తెలిపారు.

## అన్నపూర్ణమ్మకు చిత్తులూరి నివాళి

*సత్తుపల్లి, ఆగష్టు 3, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఉడతనేని అప్పారావు మాతృ మూర్తి అన్నపూర్ణమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. బుధవారం ఉడతనేని అప్పారావు స్వగృహానికి పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సబ్ ఎడిటర్ చిత్తులూరి ప్రసాద్, కల్లూరు ఏసీపీ ఎన్. వెంకటేష్ పట్టణ సీఐ టి. కరుణాకర్ వెళ్లి ఉడతనేని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.




## అలుగు పారుతున్న లంకాసాగర్ ప్రాజెక్ట్

*పెనుబల్లి, ఆగష్టు 03, ప్రభాతవార్త*



జిల్లాలోని మీడియం ప్రాజెక్ట్ లంకాసాగర్ బుధవారం అలుగుపడినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి అలుగు పడింది. నీటి మట్టం 16 అడుగులకు చేరిందని తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని రాతోని చెరువు సైతం అలుగు పడినట్లు అధికారులు తెలిపారు. నీటి మట్టం 15 అడుగులు ఉన్నట్లు తెలిపారు. రాతోని చెరువు అలుగుపడటంతో పెనుబల్లి, గంగదేవిపాడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు




*పెనుబల్లి, ఆగష్టు 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లంకపల్లి సెక్టార్ సూరయ్య బంజర్ గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎంపిటిసి బెల్లంకొండ హైమావతి, ఏసిడిపిఒ బేగం, సూపర్‌వైజర్ బి. లక్ష్మీకాంతంతో పాటు గ్రామపరిధిలో ఉన్న అంగన్‌వాడీ టీచర్ యలమంచి భద్రకాళి, అంగన్‌వాడీ ఆయా రేగుల నాగలక్ష్మి, ఆశా వర్కర్ బొల్లి కు మారి, గ్రామ దీపిక జే. శాంతి, లంకపల్లి సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి నిరుద్యోగ జేఏసి సత్తుపల్లి చైర్మన్‌గా సాయిశేషు

*పెనుబల్లి, ఆగష్టు 03, ప్రభాతవార్త*



తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసి సత్తుపల్లి చైర్మన్‌గా పెనుబల్లి మండలానికి చెందిన బెజవాడ సాయిశేషుకి తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసి రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ నియామకపత్రం అందజేశారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని, రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని సత్తుపల్లి నందు విద్యార్థి నిరుద్యోగ జేఏసి భవిష్యత్తులో ప్రజా పోరాటాలు జరుగుతాయని సాయి శేషుతెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుక్కా కృష్ణవేణి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నున్నా రామకృష్ణ, సత్తుపల్లి సొసైటి వైస్ చైర్మన్ గాదె చెన్నకేశవరావు, ఇడుపులపాటి కృష్ణ, ఫజల్‌బాబా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 5న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

*తల్లాడ, ఆగష్టు 3, ప్రభాతవార్త*

తల్లాడలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడైన కాపా సుధాకర్ ఆధ్వర్యంలో



పెరిగిన నిత్యావసర సరుకుల ధరలపై సత్తుపల్లిలో 5న ధర్నా కార్యక్రమం గురించి మాట్లాడారు. ఈ విషయమై జూలూరుపాడు మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్‌నాయక్, నునా కృష్ణని ఇంచార్జిలుగా నియమించినట్లు చెప్పారు. 5వ తేదీని జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అంతేకాక 75వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూసుమంచి నుండి విఎం బంజర వరకు పాదయాత్ర ఉన్నందున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రఘుపతిరెడ్డి, వైరా మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, జిల్లా ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు ఎరి కృష్ణారావు, యూత్‌కా ంగ్రెస్ నాయకులు కిరణ్‌కుమార్, చలపతిరెడ్డి, రాఘవులు, అంజయ్య, కాంతారావు, జమాల్ పాల్గొన్నారు

# భూషయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించండి

నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:

సిపిఎం సీనియర్ నాయకుడు శ్యామలేటి భూషయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా ఇంఛార్జ్ ఎర్ర శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. బుధవారం మూటాపురం గ్రామం నందు సిపిఎం సీనియర్ నాయకుడు స్వర్గీయ శ్యామలేటి భూషయ్య ప్రధమ వర్ధంతి సభ సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగింది. తొలుత శ్యామలేటి భూషయ్య స్థూపంను సిపిఎం జిల్లా ఇంఛార్జ్ ఎర్ర శ్రీకాంత్ ఆవిష్కరించారు. భూషయ్య చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం



జరిగిన సభలో ఎర్ర శ్రీకాంత్ మాట్లాడతూ శ్యామలేటి భూషయ్య సిపిఎం పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్దికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసారని ఆయన చెప్పారు. భూషయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం శ్రేణులు ఉద్యమించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్ , బుగ్గవీటి సరళ, బండి పద్మ, డాక్టర్ వెంకటేశ్వరరావు, ఏలూరి రంగారావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు బెల్లం లక్ష్మీ, గుగులోత్ వీరు, శ్యామలేటి పద్మ, చావా రామయ్య, ఏలూరి రంగారావు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ భరోసా

తిరుమలాయపాలెం ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని 25 గ్రామాల్లో 55 కుటుంబాలకు ఐదు లక్షల 50వేల రూపాయలు వివిధ కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన గ్రామాలు పిండిప్రోలు, తిరుమలాయపాలెం, మేడిపల్లి, కాకరవాయి, సుబ్లేడు, పాతర్లపాడు, జల్లేపల్లి, తెట్టేలపాడు, దమ్మాయిగూడెం, తిప్పారెడ్డిగూడెం, బీరోలు, సోలీపురం, అజ్మీరతండా మరికొన్ని గ్రామాల్లో ఒక్కొక్క బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు అందించారు. ఆమె మాట్లాడుతూ శాసనసభ్యు లు కందాల ఉపేందర్‌రెడ్డి ఏ కుటుంబానికి ఆపద వచ్చినా వెన్నంటే ఉండి వారికి భరోసా కల్పిస్తున్నారన్నారు. రానున్న అసెంబ్లీ ఎలక్షన్లో



పాలేరు నియోజకవర్గం నుండి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ఎంపీపీ బోడ మంగీలాల్, టీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కేశరాజు శ్రీలత, మండల ప్రధాన కార్యదర్శి ఏలువారిగూడెం సర్పంచ్ దేవరం దేవేందర్‌రెడ్డి, సర్పంచులు ఆలస్యం నాగేశ్వరరావు, తమ్మి రామ్మోహన్‌రెడ్డి, తమ్మెర వెంకటరెడ్డి, గంట నిర్మల, కృష్ణ, బోడపట్ల సునీత, నరసయ్య, హాలావత్ జ్యోతి శ్రీనివాస్, మౌనిక శ్రీనివాస్, పుల్లూరు యాకమ్మ, నాగరాజు, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, తిప్పారెడ్డిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, వేల్పుల సుశీల, సైదులు, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ ఛైర్మన్ చామకూరి రాజు, పిండిప్రోలు గ్రామశాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, పైనంపల్లి ఉపసర్పంచ్ భాను శ్రీనివాస్, తిప్పారెడ్డిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, వేల్పుల సుశీల, సైదులు, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ ఛైర్మన్ చామకూరి రాజు, పిండిప్రోలు గ్రామశాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, పైనంపల్లి ఉపసర్పంచ్ భాను శ్రీనివాస్, తిప్పారెడ్డిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, సుబ్లేడు గ్రామశాఖ అధ్యక్షులు పోలేపొంగు రామచంద్రు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కందాల దంపతులు

తిరుమలాయపాలెం ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముజాహిద్‌పురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యే కందాల ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామ ప్రజలంతా కులమతాలకు అతీతంగా బొడ్రాయి ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం మండలంలోని ఏలువారిగూడెం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏలువారిగూడెం గ్రామ సర్పంచ్ దేవరం దేవేందర్‌రెడ్డి తల్లి వెంకటమ్మ కొంతకాలంగా



అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ బుధవారం ఏలువారిగూడెం స్వగృహానికి వెళ్లి వెంకటమ్మని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి



తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ఎంపిపి బోడ మంగీలాల్‌నాయక్, డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సర్పంచ్ బోడ మంచ్యానాయక్, ఆలస్యం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బచ్చలకూరి పుట్టినరోజు వేడుకలు

నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:



డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు సమక్షంలో బుధవారం నేలకొండపల్లి నందు మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యం లో కాంగ్రేస్ సేవాదళ్ నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగరాజుకు కేకలను డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, జిల్లా కాంగ్రేస్ నాయకుడు రాయల నాగేశ్వరరావులు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, స్థానిక ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, రాయపూడి నారాయణరావు, నిమ్మగడ్డ నగేష్ , సుదర్శన్, సురేష్, శ్రీనాథ్ , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో స్వల్ప కాలంలో తల్లి కుమారుల మృతి

గార్ల, ఆగష్టు3 ప్రభాతవార్త:

ఒకే కుటుంబంలో అతిస్వల్ప కాలంలోనే అనారోగ్యంతో తల్లి కుమారులు మృతి చెందిన విషాదసంఘటన మండల పరిధి చిన్నకిష్టాపురం పంచాయితీ దేశ్యతండాలో జరిగింది. గ్రామంలోని మహ్మద్ దాజ్దిన్ గత శనివారం అనారోగ్యంతో మృతి చెందిగా, విషాదం నుండి కోలుకోక ముందే తల్లి మహ్మద్ బూబామా బేగం(58) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడంతో కుటుంబంతో పాటు గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

అంతేకకా మృతురాలి భర్త అప్జల్ గత 9నెలల క్రితమే అనార్యోంతో మృతి చెందినట్లు కుటుంబం ఒకవైపు నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు తమకుతోచిన ఆర్థిక సహయం అందించారు. సర్పంచ్ గంగావత్ రుక్మిణి, ఎంపిటిసి ఆలోత్ పరేంగన్ మృతుల కుటుంబాన్ని పరామర్శించి దహనసంస్కారాలు, భోజన ఏర్పాట్లకు వేర్వేరుగా 2వేల రూపాయలు అందించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. గ్రామంలో యువకులు విరాళాలు సేకరించి 16,500 రూపాయలను బాధిత కుటుంబానికి అందించి మనోధైర్యాన్ని అందించారు.




## ఉద్యమకారులను మరవం: బొమ్మెర

ముదిగొండ,ఆగస్టు 3, ప్రభాతవార్త :



మండలంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మధిర నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జీ బొమ్మెర రామ్మూర్తి వివిధ కుటుంబాలను పరామర్శించారు. కట్టకూరు గ్రామానికిచెందిన హెడ్ కానిస్టేబుల్ (మీట్) నాయకులు కిన్నెర వెంకటేశ్వర్లు తల్లి తిరుపతమ్మ మంగళవారం రాత్రి మరణించిన విషయం తెలుసుకొని ఘటనస్థలానికి చేరుకుని మృతిరాలికి నివాళులర్పించారు. వనం వారి కృష్ణాపురం గ్రామానికిచెందిన యాకూబ్ ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అవ్వటంతో ప్రస్తుతం ఇంటికే పరిమితమైన యాకుబ్‌ను తన నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెరుల్లి శ్రీను,పెనుగూరి కోటేశ్వరరావు, చెరుకూరి సతీష్, చేకూరి నరేష్, గాలి రాము పాల్గొన్నారు.

## రోడ్లు ఊడ్చి నిరసన తెలిపిన వీఆర్ఏలు



ముదిగొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త :

ా వీఆర్ఏలు వినూత్నమైన తీరులో తమ నిరసనను వ్యక్త పరుసునతన్నారు. 10రోజుల నుండి వీఆర్ఏలు పేస్కేల్ జీవో, అర్హుల గలవారికి ప్రమోషన్లు, 55సంవత్సరాలు పైబడిన వారివాసులకు ఉద్యోగాలు ఇస్తామనిఅసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి ఇప్పుడు దాని ఊసే ఎత్తకపోవడం చాలా బాధాకరమని మండల వీఆర్ఏలు జేఏసీ మండిపడ్డారు. 10రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టి నట్టైనా లేదని వీఆర్ఏల జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా మండిపడు తున్నారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల వీఆర్ఏలజేఏసీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లాల్‌జాన్ పాషా,జమాలు, నాగరాజు, జానీ,పాపారావు, ప్రసన్న, రమాదేవి,లక్ష్మీ,వాసు,కర్ణ,వెంకయ్య,ఖాజామియా, వీఆర్ఏలుపాల్గొన్నారు.

## చెన్నారంలో వైద్యశాఖ ఇంటింటి సర్వే

నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:



చెన్నారం గ్రామం నందు క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు బుధవారం పల్లె దవాఖానా వైద్యుడు వీరబాబు, బోదులబండ పిహెచ్‌సి వైద్యులు, వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలోని 135 ఇళ్ళకు వెళ్ళి 30ఏళ్ళు పైబడిని 298 మందిని కల్సి సమాచారం సేకరించారు. అందులో ఒకరిని అనుమానంతో గుర్తించి వైద్య పరీక్షల కొరకు వైద్యాధికారిని సంప్రదించినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్‌లు, ఆశవర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో డైట్ మెనూ చార్జీలు పెంచాలి

ఖిలావరంగల్, ఆగష్టు 03, ప్రభాతవార్త

భారత విద్యార్ ఫెడరేష్ బుధవారం వరంల్ జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలో సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గురుకుల పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఉర్సు గుట్ట వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి ఉండడానికి షెల్టర్ లేకపోవడంతో వారు రోడ్లపైనే ఉండే పరిస్థితి ఉందని, ఆటస్థలం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేటుకు ధీటుగా వారిని ప్రోత్సహిస్తున్నాం అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాట అంటే గురుకుల పాఠశాలలో ఎక్కువగా చేరేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మొగ్గుచూపుతున్నారు. గురుకులాల ద్వారా విద్యార్థులకు పాఠశాలలో నాణ్యమైన పౌష్టికాహారం అందించడం లేదన్నారు. ఇప్పటికీ 2017నాటి చార్జీలు అమలు చేస్తున్నారని అయితే నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగినందున అందుకు అనుగుణంగా విద్యార్థుల డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు.

## ఎన్నికల ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఎన్నికల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ బుధవారం తనిఖీ చేశారు. గోదాంకు వేసిన సీల్ పరిశీలించారు. అగ్నిమాపక నియంత్రికల కాలపరిమితిని ఎన్నికల పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 15వ తేదీ వరకు సమయం ముగుస్తుందని చెప్పగా తక్షణమే వాటిని మార్చాలన్నారు. సీసీ కెమేరాల రూమును కూడా తనిఖీ చేసి కెమేరాల పనితీరును పరిశీలించారు. కార్యాలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఎన్నికల పర్యవేక్షకులు రాజు,ఏవో గన్యా, కేర్ టేకర్ కృష్ణ, నవీన్‌లు పాల్గొన్నారు.



## వైరాలో కలెక్టర్ గౌతమ్ సుడిగాలి పర్యటన

*వైరా,ఆగస్ట్03,ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్‌కు సమీపంలో పట్టణ ప్రకృతి వనంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటిన అనంతరం నాల్గో వార్డులో షాదీఖానా భవనాన్ని పరిశీలించి అక్కడున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ఎక్కడ అని అంటే సమాచారం లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.45లక్షల నిధులతో షాదీఖానా భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గౌతమ్ నూతనంగా నిర్మాణం చేస్తున్న సమీకృత వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురుకుల పాఠశాలల వద్దకు వెళ్లి డార్మెటరీ భవనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ గౌతమ్ భోజనం చేసిన అనంతరం డార్మెటరీ గదులను పూర్తిగా పరిశీలించి వాటిని మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వెంటనే అధికారులను ఆదేశించారు. మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, మున్సిపాల్ కమీషనర్ వెంకటపతిరాజు, తహశీల్దార్ అరుణ, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి పరంధామరెడ్డి, ఎంఈవో వెంకటేశ్వరరావు, నీటిపారుదలశాఖ సీవో శ్రీనివాసచారి, ఆర్ఏలు క్రాంతి కుమార్, మెచ్చా వెంకటేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ అధికారి ఇటుకల భాస్కర్, ఏవో అనిత, పలువురు ప్రభుత్వ అధికారులు, మున్సిపాల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠ్యపుస్తకాలు యూనిఫాం పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 3*

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా పనిచేస్తుందని, అందులో భాగంగానే ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టిందని రాష్ట్రరవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఖమ్మంఅర్బన్ మండలం వెలుగుమట్ల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ద్విభాషా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి విద్యార్థినిలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి బోధనకు చిరునామాగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే



మంచిగా చదువుకోవాలని, స్వశక్తితో ఎదగాలని సూచించారు. ఇప్పుడు చదువుకునే విద్య మాత్రమే పునాధిగా నిలబడుతుందని, జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలంటే విద్య మాత్రమే మనలను అనుకున్న లక్ష్యం వైపుకు చేర్చుతుందన్నారు. మొత్తం 364 మంది విద్యార్థినిలకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. భోజనం, అల్పాహారం సరిగ్గా అందుతుందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుడా చైర్మన్ బచ్చువిజయ్‌కుమార్, జిల్లా విద్యాధికారి యాదయ్య, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ; ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.



## మణుగూరు మున్సిపాలిటీకి రూ.50కోట్ల నిధులు

**- మారనున్న మున్సిపాలిటీ రూపురేఖలు**

**- ప్రత్యేకంగా సీసీరోడ్లు, డ్రైన్లతో పాటు మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులు**

**- ప్రభుత్వానికి అవసరమైన ప్రతిపాధనలు**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు03:*

మణుగూరు మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయి. ప్రతివార్డులోని అంతర్గత రోడ్లు, డ్రైన్లు, మంచినీటి పైప్‌లైన్, పార్కు, ఓపెన్‌జిమ్ వంటి నిర్మాణాలతో అభివృద్ధిపరిచేందుకు రూ.50కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు ఇవ్వగా ఇందుకు అవసరమైన ప్రతిపాధనలు రూపొందించి పంపనున్నారు. ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మున్సి పాలిటీలోని






అన్నివార్డుల్లో పర్యటించి అంతర్గతరోడ్లు, డ్రైన్లు, మంచినీటి పైప్‌లైన్లను పరిశీలించారు. ఆయావార్డుల్లోని రోడ్లు, డ్రైన్ల, మంచినీటిపైప్‌లైన్ల నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఇటీవల రాష్ట్ర పురపాలక, ఐటీశాఖా మంత్రి కేటీఆర్‌ను కలిసి కోరారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.50కోట్ల నిధులు మంజూరు ఇస్తూ అవసరమైన ప్రతిపాధనలు పంపాలని ఉత్తర్వులు జారీచేయడంతో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా సూచనల మేరకు మున్సిపాలిటీ అధికారులు సీసీరోడ్లు, డ్రైన్లు, పైప్‌లైన్ల నిర్మాణాలతో పాటు పార్కు, ఓపెన్‌జిమ్ ఏర్పాటుకు ప్రతిపాధనలు తయారుచేసి అందజేయనున్నారు.

**- ప్రభుత్వానికి ప్రతిపాదనలు : ప్రభుత్వవిప్ రేగా కాంతారావు**

మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేసి పంపడం జరుగుతుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇటీవల మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇవ్వాలని రాష్ట్ర పురపాలక, ఐటీశాఖా మంత్రి కేటీఆర్‌ను కలిసి కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రూ.50కోట్ల నిధులు విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ప్రత్యేకంగా సీసీరోడ్లు, డ్రైన్లు, మంచినీటి పైప్‌లైన్లతో పాటు పార్కు, ఓపెన్‌జిమ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధంచేసి వెంటనే పంపుతామని ఆయన తెలిపారు.

## విద్యార్థులతో వెట్టిచాకిరి...

**- చేయాల్సిందే అంటున్న వాచ్‌మెన్**

*చండ్రుగొండ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

చండ్రుగొండ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో వెట్టి చాకిరి చేస్తున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో మంగళవారం 30 మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారుల లెక్కలు ప్రకారం తెలిపారు. మంగళవారం




అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వసతి గృహంలో రెండు అడుగుల లోతు వర్షపు నీరు భారీగా చేరింది. దీంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతూ ఆ సమయంలో కరెంట్ లేకపోవడం ఒక పక్క నీరు చేరుతోంది. మరోపక్క వస్తువులతో పాటు పాఠ్యపుస్తకాలు కూడా తడిశాయి. రాత్రి సమయంలో బిక్కుబిక్కు మంటూ గడిపిన విద్యార్థులు తెల్లవారిన వెంటనే హాస్టల్‌లో ఉన్న వార్డెన్ విద్యార్థులందరూ తాము వాడుకున్న బకెట్లను తీసుకొని రావాల్సిందిగా ఆదేశాలు జారీ చేస్తూ ఆ నీటిని బకెట్లతో తోడి బయట పోయిస్తున్నారు. హాస్టల్ చుట్టుపక్కల ఉన్న వారు విద్యార్థులతో పనిచేస్తున్నారేంటి అంటూ ప్రభాతవార్తకు సమాచారం అందించారు. విద్యార్థులతో చేస్తున్న పనిని ఛాయాచిత్రాల్లోని కెమేరాలో బందించారు. ఇదేంటి విద్యార్థులతో పనిచేస్తున్నారంటూ నీటిని గదిలో నుంచి తొలగిస్తున్నామని అందుకే విద్యార్థులతో చేయిస్తున్నామంటూ, మాపై అధికారి ఆదేశాల మేరకు చేయిస్తున్నామని తెలపడం గమనార్హం. వాట్సాప్ గ్రూప్‌లో వస్తున్న పోస్టులు ఆధారంగా సమాచారం తెలుసుకున్న జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ది అధికారి వెంకటేష్ స్థానిక వసతి గృహాన్ని చేరుకున్నారు. మోటార్ల సాయంతో నీటిని తొలగించి పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించారు. విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారన్న విషయంపై వివరణ కోరగా... విద్యార్థులతో పని చేయిస్తే చట్టరీత్యా నేరమని, విద్యార్థులతో ఏ పని చేయించకూడదని, తమ విచారణలో తేలితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


గదుల్లో నీటిని బకెట్లతో తోడుతున్న దృశ్యం